# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 316, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -20 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## త్వరలో ఇండియాలో పర్యటించనున్న సునీతా విలియమ్స్



న్యూఢిల్లీ : తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఎట్టకేలకు పుడమిని చేరుకున్నారు. ఆమెతో పాటు మరో ముగ్గురితో భూమికి బయలుదేరిన స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ బుధవారం తెల్లవారు.జామున 3.27 గంటలకు ఫ్లోరిడా సముద్ర తీరంలో సురక్షితంగా దిగింది. వారి రాకను ప్రపంచమంతా ఊపిరి బిగబట్టి చూసింది. మిగతా..2లో

## ఎవరికి నచ్చినా నచ్చకపోయినా టారిఫ్‌ల విధింపు వాస్తవమే : కేంద్ర విదేశాంగ మంత్రి



న్యూఢిల్లీ : : విదేశాలపై టారిఫ్‌లు, ఆంక్షల విధింపునకు సంబంధించి కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా ఆ నిర్ణయాలు నిజమేనని చెప్పారు. శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఢిల్లీలో జరుగు తున్న రైసీనా డైలాగ్ %-% 2025లో మిగతా..2లో

## తెలంగాణలో ఎంట్రీ ఇవ్వనున్న 37 మద్యం బ్రాండ్లు



హైదరాబాద్ : తెలంగాణ మందుబాబులకు మరింత కిక్కు ఇచ్చే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. అతి త్వరలో మార్కెట్ లోకి సరికొత్త మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి. అది కూడా ఒకట్రెండు కాదు ఏకంగా 37 కొత్త మద్యం బ్రాండ్లు ముందుకు వచ్చాయి. మద్యం సరఫరా కోసం గత నెల 23న బేవరేజెస్ కార్పొరేషన్ కొత్త సరఫరాదారుల నుంచి అప్లికేషన్లకు ఆహ్వానించింది.

# జూన్ నాటికి ఏపీలో వాట్సాప్ లో 500రకాల పౌరసేవలు..

## 100రోజుల్లో ఏఐ సేవలు షురూ..



**మనమిత్ర సేవలు 3 కేటగిరిల్లో ... ఒకటి ప్రజలకు నేరుగా అందించే సేవలు, 2వది హ్యూమన్ ఇంటర్వెన్స్ ద్వారా, 3వది సంస్కరణలను అమలు చేయడం ద్వారా సేవలు. ఇటీవల కదిరికి వెళ్లినపుడు ఒకసారి సర్టిఫికెట్ ఇచ్చాక మళ్లీమళ్లీ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు ఎందుకురావాలని అడిగా, ఎటువంటి కొర్రీలు లేకుండా పర్మినెంట్ సర్టిఫికెట్ ఇవ్వాలని నిర్ణయించాం.**

అమరావతి : : చంద్రబాబునాయుడు సింగపూర్ సిటిజన్ సర్వీస్ సెంటర్ ద్వారా ప్రేరణ పొంది ఈ-సేవ సర్వీసులను ఎలక్ట్రిసిటీ బిల్ తో ప్రారంభించారని వాటిని క్రమంగా అనేకరకాల సేవలకు విస్తరించారని తర్వాత మీ సేవగా మారిందని నారా లోకేష్ అసెంబ్లీలో వివరించారు. వాట్సాప్ మనమిత్ర సేవల్ని 500 సేవలకు అందించనున్నట్లు ప్రకటించారు. యువగళం పాదయాత్రలో తెలుసుకున్నానని గ్రామ గ్రామాన ప్రజలను కలిసినపుడు ఆఫీసుల ముందు పడిగాపులు పడాల్సి వస్తోందని తనకు చెప్పారని బటన్ నొక్కితే సినిమా టిక్కెట్లు, స్విగ్గీ ఫుడ్, నిత్యావసర వస్తువులు, ట్యాక్సీ వంటి అన్ని సేవలు ఇంటికి వస్తున్నపుడు ప్రభుత్వ సేవలు ఎందుకు రావడం లేదని ప్రజలు నన్ను ప్రశ్నించడంతో మిగతా..2లో

- జనవరి 30, 2025కి 150 రకాల ప్రభుత్వ సేవలు
- వాట్సాప్ మనమిత్ర సేవల్ని 500 సేవలకు అందించనున్నట్లు ప్రకటించారు
- ధనవంతులకు, పేదలకు తేడాలేకుండా నాణ్యమైన విద్య అందిస్తున్న తరహాలోనే ప్రభుత్వ సేవలు
- విజిబుల్ గవర్నెన్స్ - ఇన్విజిబుల్ గవర్నమెంట్ నినాదం ద్వారా ప్రజల చేతిలో పరిపాలన ఉండాలన్నది తన ఆకాంక్ష
- ఏఐ చాటాబాట్ కూడా ఉపయోగించి మెరుగైన సేవలు ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం
- వివిధ రకాల సర్టిఫికెట్లు ట్యాంపరింగ్ కు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్ అనేబుల్ సర్టిఫికెట్లు అందజేస్తాం

2లో

## అమరావతికి కేంద్ర సాయంపై క్లారిటీ ఇచ్చిన మంత్రి




అమరావతి : : రాజధాని అమరావతికి కేంద్ర సాయంపై శాసనమండలిలో సమాధానం ఇస్తూ క్లారిటీ ఇచ్చారు మంత్రి నారాయణ.. అమరావతికి ప్ర పంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ 15000 కోట్లు రుణం ఇస్తున్నాయని.. ఈ రుణంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు.. ఈ నిధుల్లో గ్రాంట్ ఎంత... రుణం ఎంత అనేది చర్చించి చెబుతాం.

## రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట



2లో

- జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన కేసులో రేవంత్ రెడ్డిపై కేసు కొట్టివేత

హైదరాబాద్ : తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపిన రేవంత్ రెడ్డి న్యాయవాది ముఖ్యమంత్రిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని కేటీఆర్ పై సైఫాబాద్ పీఎస్‌లో కేసు నమోదు

ఈ కేసును కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లపై వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది.



## ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తాం

- శాసనసభలో వెల్లడించిన విద్య, ఐటీ శాఖల మంత్రి
- ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం
- రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకువచ్చినట్లు వెల్లడి

## కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదం.. భట్టి బడ్జెట్‌పై కేటీఆర్ విమర్శ



హైదరాబాద్ : కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ విషయం ఇవాళ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా స్పష్టంగా కనబడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక చోదక శక్తి హైదరాబాద్ మహానగరం.. ఇవాళ ఈ నగరం అధ్వాన్నంగా మారింది. పెండింగ్ ప్రాజెక్టులు పెండింగ్‌గా మిగిలిపోయాయి. మిగతా..2లో

## మంద కృష్ణతో విభేదాలు లేవు, ఆయన నాకంటే మోదీని ఎక్కువగా నమ్ముతున్నారు: రేవంత్ రెడ్డి



- మంద కృష్ణతో మంచి సంబంధాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించామని వెల్లడి
- బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదని వ్యాఖ్యలు

హైదరాబాద్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో తనకు ఎలాంటి విభేదాలు లేవని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ఇద్దరి మధ్య మిగతా..2లో

## ఒసామాబిన్ లాడెన్ ప్రస్తావన చేసిన ఏక్‌నాథ్ షిండే

"ఔరంగబేబు ఎవరు? మన రాష్ట్రంలో ఆయనన కీర్తించడానికి మనం ఎందుకు అనుమతించాలి?




ముంబై: మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ సమాధి తొలిగించాల్సిందేనంటూ జరుగు తున్న వివాదం ముదురుతోంది. ఈ అంశంపై మహారాష్ట్ర శాసనండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య బుధవారం నాడు గందరగోళం చెలరేగింది. దీనిపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథా షిండే మండలిలో మాట్లాడారు. ఔరంగ బేజ్‌ను కొందరు కొని యాడు తుండటంపై విసుర్లు విసిరారు. ఔరంగ జేబు ను ఒసామాబిన్ లాడెన్‌తో పోల్చారు. తమ గడ్డపై ఒసామాబిన్ లాడెన్‌ను మిగతా..2లో

## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య కీలక ఒప్పందం....



- చంద్రబాబును ప్రశంసించిన బిల్ గేట్స్
- ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన
- నేడు బిల్ గేట్స్ తో కీలక సమావేశం
- కీలక రంగాల్లో సహకారంపై లోతైన చర్చ
- ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరువర్గాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదురింది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో కూడుకున్న, విస్తరించదగిన పరి ష్కారాలను అనుసంధానించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి దిశగా ఇరువురు అనేక అంశాలపై లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక సహకారానికి రూపకల్పన చేస్తుంది.



# రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన

## సీఎం రేవంత్ రెడ్డికి ఆర్థిక పద్దు పత్రాలు అందజేత

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ భట్టి విక్ర మార్క ప్రసంగించారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్త శుద్ధితో పని చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతు న్నట్లు తెలి పారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాల నను అంది స్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి మెరు గైన వైద్యం కోసం చర్యలు తీసు కుంటున్నామని, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు



చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని వివ రించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చెప్పిన 'నీకు కని పించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో.. నువ్వు తీసు కున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో' అనే మాటలను పాటిస్తూ మిగతా..2లో

**బడ్జెట్ లో ఏఏ రంగానికి ఎంత ఇచ్చారంటే...**

- రూ. 3 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్
- శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క
- సభలో ఉప ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగం
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం
- రాష్ట్ర సుస్థిర అభివృద్ధి కోసం పనిచే స్తున్నామని వ్యాఖ్య

## త్వరలో ఇండియాలో పర్యటించనున్న సునీతా విలియమ్స్

మొదటి పేజి తరువాయి

వారు క్షేమంగా భూమిపైకి ల్యాండ్ కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇక సునీత సురక్షితంగా పుడమికి చేరడంతో భారత్‌లోని ఆమె పూర్వీకుల గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె బంధువు ఒకరు మీడియాతో మాట్లాడారు. సునీతా విలియమ్స్ త్వరలోనే భారత్‌కు వస్తారని ఆమె వెల్లడించారు.తొమ్మిది నెలల నిరీక్షణకు తెరదించుతూ అంతరిక్షం నుంచి సునీత క్షేమంగా భూమికి తిరిగిరావడంతో గుజరాత్ రాష్ట్రంలోని ఝూలాసన్‌లో ఆమె బంధువులు, స్థానికులు బాణసంచా కాల్చి నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. సునీత బంధువు ఫాల్గుణి పాండ్య గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... "సునీత కోసం తొమ్మిది నెలలుగా ఎదురుచూస్తున్నాం. అంతా సాఫీగా జరిగినందుకు హ్యాపీగా ఉంది. ఆమె పుడమిపై దిగిన క్షణాలు అపురూపం. ఎలాంటి సవాళ్లనైనా ఆమె ఎదుర్కోగలదు. మా అందరికీ ఆమెనే ఆదర్శం. ఇప్పుడంతా సునీతకు ఫ్యామిలీ టైమ్. త్వరలోనే ఆమె భారత్‌కు రానున్నారు. మేమంతా కలిసి వెకేషన్ ప్లాన్ చేస్తున్నాం. సునీత అంతరిక్షంలో ఉన్నప్పుడు కూడా ఆమెతో మేము టచ్‌లోనే ఉన్నాం. ఇటీవల నేను ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళాకు వెళ్లగా ఆ విశేషాలను ఆమె రోదసి నుంచే అడిగి తెలుసుకున్నారు" అని ఫాల్గుణి పాండ్య మీడియాతో అన్నారు. కాగా, అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ కూడా సునీతా విలియమ్స్‌ను భారత్‌కు ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రధాని ఆమెకు ఓ లేఖ రాశారు. "మీరు భూమికి తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుంది" అని మోదీ తన లేఖలో పేర్కొన్నారు.

## ఎవరికి నచ్చినా నచ్చకపోయినా టారిఫ్‌ల విధింపు వాస్తవమే : కేంద్ర విదేశాంగ మంత్రి

మొదటి పేజి తరువాయి

ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ దేశాలపై సుంకాలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వాణిజ్య పరిమితులు, టారిఫ్‌లు, ఆంక్షలు వంటి వాటికి భారత విదేశాంగ విధానంలో చోటుందా..? అని కేంద్ర మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి బదులిస్తూ.. 'మీరు నమ్మినా నమ్మకపోయినా.. సుంకాలు, ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలుచేస్తున్నాయి. నిజానికి గత దశాబ్దాన్ని గమనించినట్లయితే.. గొప్ప ఆయుధీకరణను చూశాం. ఆర్థిక ప్రవాహం, ఇంధన సరఫరా, సాంకేతికత బదిలీ పెరగడం చూశాం. ఇదే ప్రపంచంలో జరుగుతున్న వాస్తవం. ఓ దేశం సమగ్ర జాతీయశక్తిగా ఎదిగే పోరాటానికి వ్యాపార, వాణిజ్య సంబంధాలు ముఖ్యమైన సహకారాన్ని అందిస్తాయి. అందుకే వాణిజ్య, వ్యాపార సంబంధాల కోసం దేశాలు పోటీపడుతున్నాయి.' అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సంబంధాలను జైశంకర్ ప్రస్తావించారు. దశాబ్దం క్రితంతో పోలిస్తే నేడు అంతర్జాతీయ సంబంధాల్లో నియంతృత్వ ధోరణి తగ్గిందనే భావిస్తున్నానని అన్నారు. నేడు చాలా వరకు విభజన రేఖలు చెరిగిపోయాయని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు. భారత్‌పై అమెరికా సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చిన నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత్ అత్యధిక స్థాయిలో సుంకాలు విధిస్తోందని ట్రంప్ పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఆయన యూఎస్ కాంగ్రెస్‌లో మాట్లాడుతూ.. ఏప్రిల్ 2 నుంచి భారత్ సహా పలు దేశాలపై పరస్పర సుంకాలు అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. దీనిపై వెనక్కి తగ్గే అవకాశమే లేదని చెప్పారు.

## తెలంగాణలో ఎంట్రీ ఇవ్వనున్న 37 మద్యం బ్రాండ్లు

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే దేశీయంగా తయారయ్యే మద్యం బ్రాండ్లలో 95 శాతం కార్పొరేషన్ తో రిజిస్టర్ అయిన నేపథ్యంలో మిగిలిన బ్రాండ్లు అప్లై చేస్తాయని భావించారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. గడువు ముగిసేనాటికి ఏకంగా 37 బ్రాండ్లు దరఖాస్తు వేస్నుకున్నాయి. ఇందులో 15 విదేశీ మద్యం బ్రాండ్లు కాగా మరో 15దేశీయ మద్యం బ్రాండ్లు. ఏడు అప్లికేషన్లు బీర్ల సరఫరాకు ముందుకు వచ్చాయి. ఇక్కడో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. నోటిఫికేషన్ లేకుండా కొత్త బ్రాండ్ల సరఫరా కోసం అనుమతి ఇవ్వటం ఏమిటంటూ ప్రభుత్వం మీద విమర్శలు చేసి.. వివాదాస్పద జాబితాలోకి ఎక్కిన సోం డిస్టలరీస్ కూడా ఈ జాబితాలో ఉన్నట్లుగా చెబుతున్నారు. బీర్ తో పాటు లిక్కర్ సంస్థలు కూడా అప్లికేషన్ పెట్టిన వైనం బయటకు వచ్చింది. మొత్తం ఫార్మాలిటీస్ పూర్తి చేసేందుకు నెల రోజులు పడుతుందని చెబుతున్నారు. అదే సమయంలో లిక్కర్ బేసిక్ ధరల్ని పెంచాలన్న దానిపై కసరత్తు జరుగుతోంది. అదే జరిగితే.. మద్యం ధరలు పెరిగే అవకాశం ఉందన్న వ్యాఖ్య వినిపిస్తోంది. ఈ కొత్త బ్రాండ్ల కారణంగా రూ.5 వేల వరకు ఆదాయం సమకూరుతుందని భావిస్తున్నారు.

## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య కీలక ఒప్పందం....

మొదటి పేజి తరువాయి

దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన భాగస్వాములకు, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో వివిధ ప్రయోజనాల కోసం గేట్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య విశ్లేషణ, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం జరుగుతుంది. వ్యవసాయంలో, ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టనున్నారు.కాగా, గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలనే తన నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా, ఈ అవగాహన ఒప్పందం ద్వారా వచ్చే ఫలితాలు మన రాష్ట్రానికి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు. డేటా ఆధారిత ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రశంసించారు. "మా భాగస్వామ్యం యొక్క సామర్థ్యం ప్రోత్సాహకరంగా ఉంది. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తక్కువ ఖర్చుతో, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన రోగ నిర్ధారణలు, వైద్య పరికరాలను అందించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య వంటి కీలక రంగాలను పరిష్కరించడానికి ఏఐ, సాంకేతిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా ఆదర్శంగా నిలవవచ్చు" అని బిల్ గేట్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## మంద కృష్ణతో విభేదాలు లేవు, ఆయన నాకంటే మోదీని ఎక్కువగా నమ్ముతున్నారు: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

సత్సంబంధాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆయన తనకంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఎక్కువగా విశ్వసిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం గట్టి వాదనలు వినిపించిందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులో బలమైన వాదనలతో అత్యున్నత న్యాయస్థానాన్ని మెప్పించామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదని ఆయన విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఎస్సీలకు న్యాయం చేయాలని బలంగా సంకల్పించానని, అందరితో సమన్వయం చేసుకుంటూ శాసనసభలో ఏకాభిప్రాయం సాధించామని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకించే సాహసం ఎవరూ చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణ తీర్మానం పెట్టాలని 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తాను చెప్పానని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కేంద్రానికి తీర్మానం పంపించాలని కోరామని ఆయన అన్నారు. తీర్మానం ప్రవేశపెడితే తనతో పాటు సండ్ర వెంకటవీరయ్య, సంపత్‌లను సభ నుండి బహిష్కరించారని ఆయన తెలిపారు. తాము పెట్టిన తీర్మానాన్ని విధిలేని పరిస్థితుల్లో అప్పట్లో సభ ఏకగ్రీవంగా ఆమోదించిందని ఆయన గుర్తు చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని చెప్పి ఏనాడూ తీసుకువెళ్లలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

త్వరలో ఉద్యోగ నోటిఫికేషన్

త్వరలో ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. పిల్లలను కోచింగ్‌లకు సన్నద్ధం చేయాలని సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విదేశాలకు కూడా పంపించాలని ఆయన అన్నారు. ఎల్లప్పుడూ మన ఊర్లోనే, మన ఇళ్లలోనే ఉండకుండా విదేశాలకు వెళ్లాలని ఆయన సూచించారు.

## ఒసామాబిన్ లాడెన్ ప్రస్తావన చేసిన ఏక్‌నాథ్ షిండే

మొదటి పేజి తరువాయి

పూడ్చిపెట్టేందుకు అమెరికా నిరాకరించిందని, అతని మృతదేహాన్ని సముద్రంలో గుర్తుతెలియని ప్రాంతంలో డిస్పోజ్ చేసిందని చెప్పారు. తద్వారా లాడెన్‌ను ఎవరూ కీర్తించకుండా అడ్డుకట్ట వేసిందని అన్నారు.ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఓ వైపు రైట్ వింగ్ సంస్థలు డిమాండ్ చేస్తుంటే ఆయనను కీర్తించడం ఏమిటని షిండే నిలదీశారు. "ఔరంగబేబు ఎవరు? మన రాష్ట్రంలో ఆయనన కీర్తించడానికి మనం ఎందుకు అనుమతించాలి? రాష్ట్ర చరిత్రలో ఆయన ఒక మాయని మచ్చ" అని ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మరాఠా రాజు ఛత్రపతి శంజీరాజేను ఇస్లాంలోకి మారాలని ఔరంగబేబు ఛాన్స్ ఇచ్చినా అందుకు శంభాజీ ఒప్పుకోలేదని, దీంతో ఆయనను చిత్రహింసపెట్టి మరీ చంపారని గుర్తుచేశారు. అమెరికా సైతం ఒసామా బిన్ లాడెన్‌ను ఎవరూ కీర్తించడానికి తావీయకుండా, సొంత గడ్డపై కాకుండా సముద్రం మధ్యలో అతని మృతదేహాన్ని పూడ్చేసిందని అన్నారు దేవేంద్ర ఫడ్నవిస్ పాలనను ఔరంగజేబు పాలనతో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కల్ పోల్చడాన్ని కూడా షిండే తిప్పికొట్టారు. ఔరంగజేబు, ఫడ్నవిస్ ఒకటేనా అని నిలదీశారు. ఔరంగబేజు శత్రువుల పట్ల వ్యవహరించిన రీతిలో ఫడ్నవిస్ ఎప్పుడూ ఇతరుల పట్ల వ్యవహరించలేదని అన్నారు. ముఖ్యమంత్రి మీపట్ల అనుచితంగా ప్రవర్తించారా అని శివసేన (యూబీటీ) ఎమ్మెల్యే అనిల్ పరబ్ వైపు తిరిగి ప్రశ్నించారు.

నాగపూర్‌లో హింస :

ఔరంగబేజ్ సమాధిని తొలిగించాలనే వీహెచ్‌పీ డిమాండ్ల మధ్య ఒక మతగ్రంథం తగులబెట్టారనే వదంతులు వ్యాప్తి చెందడంతో గత సోమవారం సాయంత్రం నాగపూర్ మహల్ ఏరియాలో హింసాకాండ చెలరేగింది. దుండగులు పలు వాహనాలు, ఆస్తులకు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో 50 మందికి పైగా అను మానితులను పోలీసులు అరెస్టు చేశారు. నాగపూర్ హింసాకాండ ముందస్తు కుట్ర జరిగిందా అనే దానిపై విచారణ జరుపుతున్నామని, ఈ ఘటనలో 34 మంది పోలీసులు కూడా గాయపడ్డారని ఏక్‌నాథ్ షిండే తెలిపారు.

# రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన

మొదటి పేజి తరువాయి



తమ ప్రభుత్వం ముందుకెళుతోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు జవాబుదారీతనం.. సుపరిపాలన అందించడంలో సఫలీకృత మయ్యామని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని, ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాము తాకట్టు పెట్టలేదన్నారు. తెలంగాణ శాసనసభలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే బడ్జెట్ ప్రసంగాన్ని చదవి వినిపించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ%ొ% రూ. రూ. 3,04,965 కోట్లతో కూడిన పద్దును ప్రవేశపెడుతున్నట్లు భట్టి తెలిపారు.రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా పేర్కొన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751గా ఉందని ఆర్థిక మంత్రి భట్టి తెలిపారు. వృద్ధిరేటు 9.6 శాతంగా ఉందని పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయం రూ.2,05,579గా ఉంటే%ొ% దేశ సగటుతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 1.8 రెట్లు ఎక్కువని బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు.

**మొత్తం బడ్జెట్ వ్యయం - రూ. 3,04,965 కోట్లు**

**రెవెన్యూ వ్యయం - రూ. 2,26,982 కోట్లు**

**మూలధన వ్యయం - రూ. 36,504 కోట్లు**

ఈ ఆర్థిక పద్దులో ఎస్టీ సంక్షేమ శాఖకు రూ.17,169 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.3,591 కోట్లు,బీసీ సంక్షేమ శాఖకు రూ.11,405 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఐటీ శాఖకు రూ.7,704 కోట్లు పౌర సరఫరాల శాఖకు రూ.5,734 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ.3,527 కోట్లు, రోడ్లు, భవనాల శాఖకు రూ.5,907 కోట్లు, పట్టణాభివృద్ధి శాఖకు రూ.17,677 కోట్లు కేటాయిస్తున్నామని వివరించారు. మహాలక్ష్మీ బస్సులో ఉచిత ప్రయాణానికి రూ.5,005 కోట్లు ఆదా అయిందని భట్టి తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి రూ.433 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని%ొ% ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి తెలిపారు. ఈ స్కూల్స్‌లో ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్‌తో పాటు ఉచిత వసతులు కల్పిస్తామన్నారు. గురుకులాల కోసం డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పరిధి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని ఆర్థికమంత్రి భట్టి వివరించారు. కొత్తగా 1,835 వైద్య చికిత్సలు ఆరోగ్యశ్రీలో చేర్చామన్నారు. ఆరోగ్యశ్రీ ప్యాకేజీల ఖర్చు 20 శాతం పెంచామని తెలిపారు. రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసినట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి ప్రస్తావించారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12000 ఇస్తున్నామని%ొ% ఈ స్కీమ్ కోసం రూ.18000 కోట్లు కేటాయిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య 8,332కు పెంచామన్నారు. తెలంగాణలో నిరుద్యోగ రేటు 22.9 శాతం నుంచి 18.1 శాతానికి తగ్గిందన్నారు. రాజీవ్ యువ వికాస పథకానికి రూ.6000 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుందని భట్టి తెలిపారు. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నామని... శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో ఏఐ సిటీ, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ విభాగాలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ప్రత్యేక అథారిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించామని చెప్పుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ రిజర్వేషన్లపై కమిషన్లు ఏర్పాటు చేసి అధ్యయనం నిర్వహించామని భట్టి గుర్తు చేశారు. ఆయా కమిషన్లు ఇచ్చిన నివేదికలను శాసనసభ వేదికగా ఆమోదించామని తెలిపారు.

## అమరావతికి కేంద్ర సాయంపై క్లారిటీ ఇచ్చిన మంత్రి

మొదటి పేజి తరువాయి

హడ్కో ద్వారా 11 వేల కోట్లు రుణం తీసుకుంటున్నాం. KFW అనే జర్మన్ బ్యాంక్ ఒక 5000 కోట్లు లోన్ ఇస్తుంది. మొత్తం 31 వేల కోట్లు అమరావతికి వివిధ రూపాల్లో వస్తున్నాయని వెల్లడించారు. అమరావతికి రైల్వే ప్రాజెక్ట్ ఖర్చు కేంద్రమే భరిస్తుందన్నారు.. ఇక, అమరావతి రైల్వే ప్రాజెక్ట్ కు అవసరమైన భూమిని ఎలా సేకరించాలనే దానిపై చర్చిస్తున్నాం. అమరావతి డిజైన్ చేసినప్పుడే స్వయం సమృద్ధి గా డిజైన్ చేశారని తెలిపారు.. ప్రస్తుతం పనులు ప్రారంభించడానికి బడ్జెట్ లో 6000 కోట్లు కేటాయించామని తెలిపారు మంత్రి నారాయణ.. ప్రజలు టాక్స్ ల రూపంలో చెల్లించిన డబ్బులు అమరావతికి వాడకూడదనేది సీఎం నారా చంద్రబాబు నాయుడు చాలా క్లియర్ గా చెప్పారని పేర్కొన్నారు.. రాజధాని కోసం తీసుకున్న రుణాలను అమరావతి పూర్తయిన తర్వాత అక్కడి భూములతో రీ పేమెంట్ చేస్తాం అన్నారు నారాయణ.. బ్యాంకుల ద్వారా డబ్బులు రావడానికి లేట్ అవుతుందని.. దీంతో, ఈ బడ్జెట్‌లో కేటాయించిన 6000 కోట్లతో పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు.. అయితే, రుణాల ద్వారా డబ్బులు వచ్చిన తర్వాత బడ్జెట్ డబ్బులు క్లియర్ చేయనున్నట్టు శాసనమండలిలో వెల్లడించారు మంత్రి పొంగూరు నారాయణ..

## ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తాం

అమరావతి : రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ రెండో సవరణ బిల్లు-2025ను మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టగా, సభ ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకురావడం జరిగింది. సాంకేతిక అంశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఉన్నాం. గ్రీన్ ఫీల్డ్ గురించి ఇప్పటికే చర్చించాం.ద

బ్రౌన్ ఫీల్డ్ కింద ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని అనుకున్నప్పుడు... కేంద్ర, రాష్ట్ర నిబంధనల ప్రకారం వీవీఐటీ ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని కోరడం జరిగింది. వారికి 50 ఎకరాల భూమి ఉంది. 4,75,278 చ.అడుగుల బిల్టప్ ఏరియా ఉంది. సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేటర్ సెంటర్స్ ఉన్నాయి. 11 యూజీ, పీజీ కోర్సులు ఉన్నాయి. సుమారు 700 మంది సిబ్బంది ఉన్నారు. 9,200 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సొసైటీ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉంది. వీవీఐటీని వీవీఐటీయూగా మార్చాలని కోరారు. అది కూడా 2016 యాక్ట్ కింద కన్వర్ట్ చేయాలని కోరారు. ఈ యాక్ట్ గ్రీన్ ఫీల్డ్ అంటే కొత్త యూనివర్సిటీ, మరొకటి బ్రౌన్ ఫీల్డ్.. అంటే కన్వర్షన్. వీవీఐటీ కన్వెర్షన్ కింద బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీ గా గుర్తించాలని కోరడం జరిగింది. యూనివర్సిటీ ఎప్పుడు వచ్చినా చట్టసభల్లో యాక్ట్ కింద సవరణ చేసి యూనివర్సిటీ పేరును ఇంక్లూడ్ చేయాల్సిన అవసరం ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

## రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట

మొదటి పేజి తరువాయి

జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన ఘటనకు సంబంధించి 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో రేవంత్ రెడ్డిపై కేసు నమోదయింది. నార్సింగి పోలీసులు అప్పుడు ఆయనను రిమాండుకు తరలించారు. ఈ క్రమంలో ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని ఆయన తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనల సందర్భంగా జన్వాడ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది పేర్కొన్నారు. తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు రేవంత్ రెడ్డిపై నమోదైన కేసును కొట్టివేసింది.

**కేటీఆర్‌పై కేసు కొట్టివేత**

కేటీఆర్‌పై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఎంపీ అనిల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షలతో తనపై కేసు నమోదు చేశారని వాదనల సందర్భంగా కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న న్యాయస్థానం ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది.

## కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదం.. భట్టి బడ్జెట్‌పై కేటీఆర్ విమర్శ

మొదటి పేజి తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ మంత్రి. నగరంలో చేపట్టిన 42 ఫ్లై ఓవర్లకు గానూ 36 పూర్తి చేశాం. మిగతా 6 పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డిది. ప్రభుత్వ హాస్పిటల్‌ను విధ్వంసం చేశారు. హాస్పిటల్స్‌లో మందులు దొరకని పరిస్థితి నెలకొందని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ ప్రభుత్వం. ఆర్థిక వ్యవస్థ పేకమేడలాగా కుప్పకూలుతుంది. కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదం.. ఇది బడ్జెట్ ద్వారా స్పష్టంగా కనబడుతుంది. పెద్ద పెద్ద డైలాగులు ట్రిలియన్ డాలర్ చేస్తరట.. ట్రిలియన్ డాలర్ అంటే ఎన్ని సున్నాలున్నాయో కూడా తెలియదు ఈ సన్నాసులకు.. ఎవరో చెబితే వీళ్లు చదివారు తప్ప వీళ్లకు ఉన్నదాన్ని కాపాడే పరిస్థితి లేదు. ట్రిలియన్ డాలర్లకు ఆర్థిక వ్యవస్థ చేసుడు కాదు.. ట్రిలియన్ డాలర్లకు అప్పుజేసే పరిస్థితి కనిపిస్తుంది. పదేండ్లలో కేసీఆర్ 4 లక్షల 17 వేల కోట్లు అప్పుజేస్తే కాంగ్రెస్ పార్టీ కారు కూతలు కూసింది.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒకటే ఏడాదిలో ఒక లక్షా 60 వేల కోట్లు అప్పు చేసింది ఇది వాస్తవమని రేవంత్ ఒప్పుకున్నారు అని కేటీఆర్ తెలిపారు. వీరిది 20 శాతం కమీషన్ పాలన.. దేశానికి సిగ్గుచేటు పాలన.. ఇది ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదు. ఆరు గ్యారెంటీలను గోవిందా అనిపించి ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్ అని ఆరోపించారు. మీ మొదటి ప్రాధాన్యత వ్యవసాయం కాదు.. ఢిల్లీకి మూటలు పంపడం మీ ప్రాధాన్యత అని అర్థమైంది. రుణమాఫీ చేశామని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే శాసనసభ సభ్యత్వాలను వదులుకుంటామని హరీశ్‌రావు, కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, నేను సవాల్ చేశాం. కానీ కాంగ్రెస్ సర్కార్ ముందుకు రాలేదు. రైతుకూలీలకు ఆర్థిక సాయం చేశామని నమ్మబలుకుతున్నారు. రైతు కూలలీలకు రూ. 12 వేలు ఇచ్చినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## త్వరలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు.. బీ అలెర్ట్!

హైదరాబాద్ : ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కంటే అదనంగా నాలుగు నుంచి ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 10 దాటితే ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఉదయం 10 తర్వాత నుండి సాయంత్రం 3 గంటల వరకు రోడ్లు ఇప్పుడే నిర్మానుష్యంగా దర్శనం ఇస్తున్నాయి . ఇక ఇదే సమయంలో ఎండలు మండుతున్న వేళ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశమనం కలిగించే విషయాన్ని వెల్లడించారు.

త్వరలో వర్షాలు

వాతావరణశాఖ అధికారులు తెలంగాణ రాష్ట్రంలో మరో మూడు రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మార్చి 22వ తేదీ నుండి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా హైదరాబాద్లో మార్చి 22వ తేదీ నుంచి మూడురోజుల పాటు వాతావరణం భిన్నంగా ఉంటుందని, ఇక తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు, వడగండ్ల వానలతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.

**22 నుండి తీవ్ర తుఫాన్లకు ఛాన్స్**

ఇక మార్చి 22వ తేదీన సెంట్రల్ నార్త్ తెలంగాణలో ప్రారంభమై, మార్చి 23వ తేదీ, 24వ తేదీన దక్షిణ తూర్పు తెలంగాణ వరకు విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. తూర్పు తెలంగాణలో తీవ్రమైన తుఫాన్లు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

ఈ జిల్లాలలో ఈదురుగాలులతో కూడిన తుఫాన్లు

మార్చి 22వ తేదీ మరియు మార్చి 23వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, మహబూబాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల్ లలో ఈదురు గాలులతో కూడిన తుఫానుకు అవకాశం ఉందని వెల్లడించారు. ఇక హైదరాబాద్ నగరం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**తెలంగాణా ప్రజలకు బడ్జెట్ భారీ షాక్ ఇవ్వనుందా?**

ఈ జిల్లాలలో వడగండ్ల వాన నిర్మల్, ఆసిఫాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, హనుమకొండ, సిద్దిపేట, కరీంనగర్, వరంగల్, జనగామ, యాదాద్రి, సూర్యపేట, రంగారెడ్డి, మేడ్చల్, నల్గొండ, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో వడగండ్ల వానలు బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

# జూన్ నాటికి ఏపీలో వాట్సాప్ లో 500రకాల పౌరసేవలు..

మొదటి పేజి తరువాయి

వాట్సాప్ గవర్నెన్స్ ఆలోచన వచ్చినట్టు చెప్పారు.ఆఫీసులకు వెళితే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని, గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని సామాన్య ప్రజలు అక్కడకు వెళ్లడానికి ఇష్టపడటం లేదని ఆఫీసులకు వెళితే మెరుగైన సేవలు అందకపోగా, లేనిపోని సమస్యలు వస్తాయని భావించే వారన్నారు.

గవర్నెన్స్ లో కీలక సంస్కరణలకు మనమిత్రతో నాంది

ధనవంతులకు, పేదలకు తేడాలేకుండా నాణ్యమైన విద్య అందిస్తున్న తరహాలోనే ప్రభుత్వ సేవలు అందరికీ సమంగా అందించాల్సి ఉందని ఇందుకోసం వాట్సాప్ ద్వారా సుపరిపాలనపై అధ్యయనం చేసినట్టు చెప్పారు,విజిబుల్ గవర్నెన్స్ - ఇన్విజిబుల్ గవర్నమెంట్ నినాదం ద్వారా ప్రజల చేతిలో పరిపాలన ఉండాలన్నది తన ఆకాంక్ష అన్నారు. బేసిక్ సర్వీసెస్, వివిధరకాల సర్టిఫికెట్లను అధికారుల పాత్ర లేకుండా చేయాలనే ఆలోచనతో, కొత్త యాప్ తో అవసరం లేకుండా అందరికీ అందుబాటులో ఉన్నవాట్సాప్ ద్వారా మనమిత్ర పేరుతో ప్రజలచేతిలోకి పాలన తెచ్చే లక్ష్యంతో సేవలు ప్రారంభించినట్టు చెప్పారు.పౌరసేవలకు గేమ్ ఛేంజర్‌గా మనమిత్ర పేరుతో సేవలకు శ్రీకారం చుట్టామని ప్రస్తుతం 200 సేవలను మనమిత్ర ద్వారా అందిస్తున్నామన్నారు. ఇతర దేశాల్లో విధానాలను తెలుసుకున్నపుడు ఎస్తోనియాలో ఈ గవర్నెన్స్ చాలా ముందుకు తీసుకెళ్లారని సింగపూర్ లో స్మార్ట్ నేషన్ ఇనిషియేటివ్ కింద ఎఐ పవర్ తో సేవలు అందిస్తున్నారని, యుఎఇ లాంటి దేశాలు వాట్సాప్ ఆధారిత సేవలు అంద జేస్తున్నారని గవర్నెన్స్ లో విప్లవాత్మక సంస్కరణల అమలులో వాట్సాప్ గవర్నెన్స్ కీలక పాత్ర వహిస్తుందని మేం బలంగా నమ్ముతున్నామని చెప్పారు.



ఈనెలాఖరుకు మనమిత్ర ద్వారా 300 రకాల సేవలు

రాబోయేరోజుల్లో వాయిస్ అనేబుల్ చేసి ఎఐని అనుసంధానంతో ఇంకా మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. మనమిత్రకు సంబంధించి సెప్టెంబర్ 19, 2024న మెటాతో సమావేశమై, అక్టోబర్ 22, 2024న ఎంఓయు చేసుకున్నామన్నారు.జనవరి 30, 2025కి 150 రకాల ప్రభుత్వ సేవలు (రెవిన్యూ సర్టిఫికెట్, ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపు, గ్రీవెన్స్ సేవలు వంటివి) మనమిత్రలో ప్రారంభించామని ఈనెలాఖరుకు 300రకాల ప్రభుత్వ సేవలు వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తేబోతున్నట్టు చెప్పారు.ఎఐ చాటాబాట్ కూడా ఉపయోగించి మెరుగైన సేవలు ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. మనమిత్ర సేవలు 3 కేటగిరిల్లో అందించాలని నిర్ణయించామన్నారు. . ఒకటి ప్రజలకు నేరుగా అందించే సేవలు, 2వది హ్యూమన్ ఇంటర్వెన్స్ ద్వారా, 3వది సంస్కరణలను అమలు చేయడం ద్వారా సేవలు. ఇటీవల కదిరికి వెళ్లినపుడు ఒకసారి సర్టిఫికెట్ ఇచ్చాక మళ్లీమళ్లీ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు ఎందుకురావాలని అడిగా, ఎటువంటి కొర్రీలు లేకుండా పర్మినెంట్ సర్టిఫికెట్ ఇవ్వాలని నిర్ణయించాం. క్లిష్టతరమైన సేవలను చట్టాలను సవరించి సర్వీసులను అందుబాటులోకి తెస్తామన్నారు.
.

క్యూఆర్ కోడ్, ఎఐ అనేబుల్ తో మెరుగైన సేవలు

నూతన విధానంలో వివిధ రకాల సర్టిఫికెట్లు ట్యాంపరింగ్ కు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్ అనేబుల్ సర్టిఫికెట్లు అందజేస్తామని సెక్యూరిటీ పేపర్ పేరుతో పెద్ద ఎత్తున ప్రభుత్వ విభాగాల్లో డబ్బు ఖర్చవుతోందని క్యూఆర్ కోడ్ అనేబుల్ తో ఆ డబ్బు ఆదా అవుతుందని చెప్పారు.ఏపీపీఎస్సీ డాక్యుమెంట్ వెరిఫికేషన్ లో చాలా సమయం తీసుకుంటున్నట్లు మా పరిశీలనలో తెలిసిందని నూతన విధానంలో క్యూఆర్ కోడ్ ద్వారా వెరిఫికేషన్ సులభతరం చేస్తామన్నారు. పేమెంట్స్ అన్నీ ఇంటిగ్రేట్ చేసి ఒకే ప్లాట్ ఫాంపైకి తెచ్చామని రాబోయే రోజుల్లో మరింత సులతరంగా ఎఐ చాట్ బాట్ ద్వారా బస్ టిక్కెట్లు, ఇతర సేవలను కేవలం వాయిస్ కాల్ తో అందేలా చేస్తామన్నారు.

## పేదవాడి సొంత ఇంటి కల నెరవేరాలి:



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ఇళ్ల స్థలాల సాధన...సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణలి మాట్లాడుతూభారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ పొన్నూరు నియోజకవర్గం, ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేసిందన్నారు ఆ జీవో ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పెదకాకాని సెంటర్లో గల సిపిఐ కార్యాలయము వద్ద అర్జీలు వ్రాసే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుంటూరు జిల్లా సిపిఐ కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ గారు హాజరై ప్రారంభిస్తారని తెలియజేశారుపేదవాడి పక్షాన ఎర్ర జెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. ఆనాటి భారత కమిటీ సిపిఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు రైతులకు సాగు భూములు పంచి పెట్టిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. 20వ తేదీ నాడు పెదకాకాని పేరంటాలమ్మ గుడి వద్ద గల సిపిఐ కార్యాలయం వద్ద అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల అర్జీలను వ్రాయడం జరుగుతుందని అర్హులైన వారు ఉదయం ఎనిమిది గంటలకు వచ్చి అర్జీలు నమోదు చేయించుకొనవలసినదిగా తెలియజేశారు, పెదకాకాని మండల తహశీల్దార్ కార్యాలయం లో 21వ తేదీ నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదికగా అర్హులైన ఇండ్ల స్థలాల లబ్దిదారులతో అర్జీలను అందించడం జరుగుతుందని కనుక అర్హులైన పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి దర్శి లింగారావు రామిశెట్టి శ్రీనివాసరావు మండే రవీంద్రబాబు షేక్ ఆశాభి సిహెచ్ విజయలక్ష్మి నాయుడు గంగా ఆర్దల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం






హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు కృతజ్ఞతలుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు లబ్ధిదారుల పేర్లు కొత్తకొండ కుమారస్వామికి 36వేల రూపాయలు, తాళ్లపల్లి లక్ష్మీనారాయణకు 22 వేల రూపాయలు, ఏలిమి కుమారస్వామికి 18 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, రేణు కుంట్ల అశోక్, రేణు కుంట్ల ప్రవీణ్, గ్రామ కిసాన్ శాల అధ్యక్షులు ఆలేటి కుమారస్వామి, గ్రామ ఉపాధ్యక్షులు కసర బోయిన సుభాష్ యాదవ్, తోపేల రమేష్, పిట్టల రామస్వామి, యాటకాల ఐలయ్య, బొజ్జ రాజ్ కుమార్, ఆలేటి గట్టు స్వామి, పిట్టల రాజ్ కుమార్, కొత్తకొండ వెంకటేష్ గౌడ్, పోగుల రాజుకుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా డి ఈ సి అధికారి



వనపర్తి జిల్లా ప్రతినిధి/ కొత్తకోట ( జనం రిపోర్టర్ ) : కొత్తకోట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అలాగే నివేదిత జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా డి ఈ సి సభ్యులు నరేంద్ర కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో నరేంద్ర కుమార్ ఉదయం 8 గంటలకు కొత్తకోట పోలీస్ స్టేషన్ చేరుకొని డే -11 సెట్- బి ప్రశ్నాపత్రాలను కస్టోడియన్ టి జె విశ్వేశ్వర్ తో కలిసి సి ఎస్ డి ఓ లకు పంపిణీ చేశారు . అదేవిధంగా పరీక్ష కేంద్రాలలో పరీక్షల సరళిని పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కొత్తకోటలో 258 మంది గాను 244 విద్యార్థులు హాజరయ్యారు. నివేదిత జూనియర్ కాలేజ్ లో 366 గాను 354 మంది విద్యార్థులు హాజరుకాగా అదేవిధంగా ప్రతిభ జూనియర్ కళాశాలలో 306 గాను 299 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు హాజరైనట్లు అధికారికి తెలిపారు. మూడు పరీక్ష కేంద్రాల్లోనూ సి ఎస్, డి ఓ లతో మాట్లాడి పరీక్షలు సజావుగా జరిపేటట్లు చూడాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కొత్తకోట కళాశాల సి ఎస్ రాజు డి ఓ శ్రీనివాస్ రెడ్డి , నివేదిత కళాశాలలో సి ఎస్ గోపాల్ డి ఒ విజయ్ కుమార్, ప్రతిభా జూనియర్ కళాశాలలో కృష్ణకుమారి బాబురావు వివిధ కళాశాలల ఏ సి ఎస్ లు వెంకటయ్య గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.



## ఆత్మకూరు లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో సమర్థవంతంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చిత్రపటాలకు బుధవారం ఆత్మకూరు పట్ట ణంలో గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. నిన్న అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలిపినందున ఎస్సీ వర్గీకరణ తరపున, కాంగ్రెస్ పార్టీ బిసి విభాగల తరపున ధన్యవాదాలు తెలుపుతూ, పాలాభిషేకం చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ చట్టసభలలో బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ వల్ల పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, అదేవిధంగా రాజకీయంగా ఆర్థికంగా,ఎదగడానికి మంచి అవకాశమని, బిసి రిజర్వేషన్ పై, సుదీర్ఘంగా ప్రసంగించిన వాకిటి శ్రీహరి అన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నల్గొండ శ్రీనివాసులు, రాయచూరు పరమేష్, రహమతుల్లా తులసి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం యూనిట్ గా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం ...

### ఇది అంబేద్కర్ వాదుల విజయం













పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : ఈ విజయం మెప్స్ కు జన్మనిచ్చి ఉద్యమాల ఉగ్గు పట్టిన ఈదుమూడి తల్లికి మాదిగ జాతి హక్కుల సాధనకై ప్రాణ త్యాగం చేసిన మాదిగ అమర వీరులకు అంకితంరాజీవ్ రంజన్ మిశ్రాకు చంద్రబాబు నేతృత్వంలోని మంత్రి వర్గానికి కృతజ్ఞతలు ఉద్యమాన్ని కుటుంబ ఆర్థిక వనరుగా మలుచుకున్న ...కరుడుగట్టిన మనువాది మంద కృష్ణమాదిగ కబంధ హస్తాల నుండి మాదిగ జాతిని కాపాడటానికి రక్షక కవచంగా నిలుస్తున్న గౌ. శ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నేతృత్వం / నాయకత్వానిదే ఈ క్రెడిట్ ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ.గౌ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక ఆధారంగా రాష్ట్రం యూనిట్ గా రిజర్వేషన్ల వర్గీకరణకు ఆమోద ముద్రవేసిన నేపథ్యంలో రాజీవ్ రంజన్ మిశ్రా, ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గానికి మాదిగ ఉపకులాల తరపున ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ కృతజ్ఞతలు తెలియజేసారు. 3 దశాబ్దాలకు పైబడి అలుపెరుగని ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే ఈ విజయం అని ఈ విజయాన్ని అంబేద్కర్ వాదుల విజయంగా అభివర్ణించారు. భారత దేశ అస్తిత్వ ఉద్యమాల చరిత్రలో 3 దశాబ్దాల క్రితం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం , ప్రకాశం జిల్లా , నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామం మాదిగ పల్లెలో 20 మంది నవ యువకుల నేతృత్వంలో పురుడు పోసుకున్న ఉద్యమ చరిత్రలో అనేక మైలు రాళ్ళను దాటుకుని యావత్ భారత దేశానికే ఆదర్శంగా నిలిచి నేడు మాదిగ జాతి హక్కుల సాధనకై అలుపెరుగని రాజీ లేని పోరాటం చేస్తూ వర్గీకరణ సాధించడం ద్వారా సువర్ణ అధ్యాయాన్ని లిఖించింది అని అన్నారు. ఈ ఘన విజయాన్ని ఉద్యమానికి జన్మనిచ్చి ,ఉగ్గు పట్టి ఎన్నో కష్ట నష్టాలకొర్చి తీర్చి దిద్దిన ఈడుమూడి మాదిగపల్లె తల్లికి మరియు మాదిగ జాతి ఆత్మగౌరవం హక్కుల సాధనకై తమ ప్రాణాలను సైతం అర్పించి అమరులైన మాదిగ వీరులకు అంకితమిస్తున్నామన్నారు.నీటి నిజాయితీ కి ప్రతి రూపమైన అమాయక మాదిగజాతి బిడ్డలను నిస్సిగ్గుగా మనువాదులకు బానిసలుగా మార్చుడానికి కుట్ర చేస్తున్న మాదిగ జాతి ద్రోహి మంద కృష్ణమాదిగ కు ఈ విజయం చెంపపెట్టు లాంటిదన్నారు. %ూజ% రిజర్వేషన్ల వర్గీకరణ కు ఆమోదయోగ్యమైన ఒక నిర్దిష్ట విధి విధానాన్ని ప్రకటించకుండా / డిమాండ్ చేయకుండా మౌనం వహించిన కృష్ణ మాదిగ మాదిగ జాతి ద్రోహిగా చరిత్ర హీనమయ్యాడని చరిత్రలో కృష్ణ మదిగను మాదిగ జాతి క్షమించదన్నారు. ఎందరో జాతి బిడ్డల త్యాగాల పునాదుల మీద ఉద్భవించిన %వీ=ూా% ఉద్యమాన్ని నిస్సిగ్గుగా %ం% నిర్లజ్జగా తన కుటుంబ ఆర్థిక వనరుగా మలచుకున్న మంద కృష్ణమాదిగ ను యావత్ మాదిగ జాతి బహిష్కరించే సమయం ఆసన్నమైందన్నారు.జిల్లా యూనిట్ గా రిజర్వేషన్ల వర్గీకరణ అమలు సాధ్యం కాదని, అదొక లోపభూయిష్ట విధానమని అసలు దేశంలో ఎక్కడ ఏ రిజర్వేషన్ కూడా జిల్లా యూనిట్ గా అమలు అయిన దాఖలాలు లేవని చంద్రబాబు సదరు ఆలోచనను విరమించుకోవాలని మొదటి నుండి తన స్వరాన్ని బలంగా వినిపిస్తున్నది నాటి ఈదుమూడిలో మొట్ట మొదటి %వీ=ూా% ఉద్యమ భాగస్వామి వ్యవస్థాపక సభ్యులు మరియు నేటి అసలైన %వీ=ూా% ఉద్యమ సారథి, వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య నాయకత్వం. కష్టసాధ్యం అని భావిస్తున్నప్పటికి వాస్తవాలను మరి ముఖ్యంగా జిల్లా యూనిట్ గా వర్గీకరణ జరిగితే ఉత్పన్నమయ్యే చిక్కులను న్యాయపరమైన సమస్యలను కమిషన్ కు సోదాహరణంగా వివరించడం ద్వారా వారి సారథ్యంలోని కమిటీ విజయం సాధించి నేడు రాష్ట్రం యూనిట్ గా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించడం లో తన మొక్కవోని పట్టుదల %ం% కృషిని సమాజానికి చాటి చెప్పింది. కమిషన్ రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా ఏ జిల్లా పర్యటనలో కూడా ఎవరూ/ ఏ సామాజిక వర్గం నాయకులు జిల్లా యూనిట్ గా వర్గీకరణ ను వ్యతిరేకించనప్పటికి %ం% రాష్ట్రం యూనిట్ గా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేయనప్పటికి ఒకే ఒక్క ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలోని %వీ=ూా% క్యాడర్ మాత్రమే తన గళాన్ని బలంగా వినిపించింది అన్ని జిల్లాల్లో కమిషన్ కు వినతి పత్రాలు సమర్పించి రాష్ట్రం యూనిట్ గా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేయడం తో పాటు అధినాయకుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ స్వయంగా కమిషన్ ను కలిసి తన అభిప్రాయాన్ని సోదాహరణంగా వివరించడం సర్వదా అభినందనీయమే. తనను నమ్ముకున్న జాతి కోసం అహర్నిశలు మొక్కవోని ధైర్యంతో శ్రమించి నేడు విజయం సాధించడం ద్వారా అమాయక మాదిగ జాతిని మనువాదులకు బానిసలుగా మార్చాలని కుట్రచేస్తున్న మంద కృష్ణమాదిగ కబంధ హస్తాల నుంచి మాదిగ జాతిని కాపాడానికి ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా భవిష్యత్ రక్షక కవచంగా నిలుస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారి నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ నమస్సులతోచిలువూరు నాగ రాజు మాదిగ

## సేవాభావానికి వెలుగు: దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : జగిత్యాల హోప్ ఫౌండేషన్ గౌరవ సభ్యులు శ్రీ నూనె వెంకట రాజేంద్ర కుమార్ గారు, శ్రీమతి రజని గారి దంపతుల 47వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, వారి సేవా కార్యక్రమాలను కృతజ్ఞతగా హోప్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్తంగా ఒక మహత్తరమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించాయి.ప్రకాశం జిల్లా పొదిలి కాలేజీ సమీపంలోని శ్రీపతి నగర్ లో తిరుగుతున్న నిరుపేదలకు అన్నదానం చేయడం ద్వారా వారు తమ సహాయహస్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు, రాధా, ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి మరియు ఇతర సంఘ సేవకులు పాల్గొన్నారు.

## 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్లుగా నమోదు, మార్పులు చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్ల నియామకం, ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల ఖర్చుల సమర్పన తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతలో ఓటు ప్రాముఖ్యతను కలిగి ఉండేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారుఓటరుగా నమోదు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మీసేవ, ఆన్ లైన్ , హెల్ప్ లైన్, మొబైల్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఫారం 7 ద్వారా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అదేవిధంగా ఫారం 8 ద్వారా ఓటరు బదిలీ, పోలింగ్ కేంద్రం బదిలీ, కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకోవడం, ఓటరు ఐడీలో మార్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. బూతు స్థాయి ఏజెంట్ల నియామకం వారం రోజుల్లోగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ సూచించారు. జాబితాలను పోలింగ్ కేంద్రం వారిగా బిఎల్ఏ ల మొబైల్ నంబర్ తో సహా తహసిల్దార్లకు లేదా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి జిల్లా పార్టీల అధ్యక్షుల సంతకాలతో సమర్పించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, డిప్యూటీ తహసిల్దార్ ఉష్యా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే అంశాపై పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చుకుంటూ సంబరాలు...

### సామాజిక తెలంగాణ మా ధ్యేయం.....

### కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బరపట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రాహుల్ గాంధీ కి ధన్యవాదాలు తెలియజేస్తూ, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది. టపాకాయలు కాల్చి సీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...ఈ కార్యక్రమంలో హాజరైన కాంగ్రెస్ పార్టీ ఓబిసిఎల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ.. భారత్ జూడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న బలహీన వర్గాల ఆర్థిక రాజకీయ స్థితిగతులను అధ్యయనం చేసిన, రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే అంశాన్ని నిన్న అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకమని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల



శ్రీధర్ బాబు కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు బీసీ వర్గాల గొంతుక రాజ్ ఠాగూర్ కి ధన్యవాదాలు తెలియజేశారు.మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా ఉన్నటువంటి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకమని, మిగతా వర్గాలకు కూడా న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తదని, ప్రతి ఒక్క వర్గానికి బహుజన అందరికి అండగా కాంగ్రెస్ పార్టీ నిరుస్తుందని, ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడా దృశ్య సారించి అసెంబ్లీలో తీర్మానించిన బిల్లులను పార్లమెంటులో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.డిసిసి ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు అండగా అనునిత్యం నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఒక్కొక్క హామీని నెరవేస్తూ, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి, శాసనసభ్యులకు పార్టీ నాయకత్వానికి బీసీ వర్గాల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం ,మార్కెట్ కమిటీ వైస్-చైర్మన్ మద్ది తిరుపతి గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, రెండు మండలాల కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బరుపాటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మంతెన మహేందర్, సూరి నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్యామ్, మాజీ సర్పంచులు కనకయ్య, గంగాధరి శ్రీనివాస్ గౌడ్,ఏదులాపురం వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కొక్కెర రమేష్, గజ్జల నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు రాజ్ కుమార్, దారవేణి సాయి, అప్పల రాజేందర్ ,కాంపెల్లి సంతోష్ ,గంటసాల బుజ్జి బాబు, ఊపులేటి శ్రీను, ఉప్పులేటి రవి, ఎలిగేటి లింగయ్య, జూల లింగయ్య, నాగరాజు, మైనార్టీ నాయకులు దస్తగిరి, జలీల్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సేవ చేసే భాగ్యం కలగడం నా అదృష్టం: ఏఎంసి డైరెక్టర్ మహమ్మద్ సర్తాజ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్‌పల్లి ( జనం రిపోర్టర్ ) : రైతులకు సేవ చేసే భాగ్యం కలగడం నా అదృష్టం అని శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ మహమ్మద్ సర్తాజ్ అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ బాధ్యతగా పని చేసి రైతులకు మేలు చేసేందుకు పాటుపడతా అని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెండోసారి డైరెక్టర్ పదవి కట్ట పెట్టినందుకు గాను చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యకు ఏఎంసి డైరెక్టర్ మహమ్మద్ సర్తాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి :

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శంకర్ పల్లి ( జనం రిపోర్టర్ ) : నిన్న మద్య రాత్రి అందాజ 01 గంటల సమయంలో హర్ష వర్దన్ రెడ్డి (30) పిల్లిగుండ్ల గ్రామ నివాసి, సుబిషి కనస్ట్రక్షన్ శంకరపల్లి లో సైటు ఇంజినీరుగా పనిచేస్తూ తిరిగి ఇంటికి తన ద్విచక్ర వాహనం పైన వెళ్తున్న సమయంలో బుల్కాపూర్ రైల్వే అండర్ పాస్ దాటగానే గుర్తు తెలియని వాహనం వెనకవైపు నుండి ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు డివైడర్ కి ఢీ కొనడంతో తలకి మరియు ఇతర శరీర బాగాలకు బలమైన గాయాలు తగలటంతో, చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గ మద్యంలోనే చనిపోయాడు. ఇట్టి విషయమై మృతని సోదరుడు ధృవ తేజ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినారు. ఇట్టి సందర్బంగా ద్విచక్ర వాహణదారులంతా హెల్మెట్ తప్పని సరిగా దరించాలని శంకరపల్లి సి ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్"....

### విధుల్లో నిర్లక్ష్యం వద్దు...అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాం...

### -పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 19.బుధవారం రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని, సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ... మనమందరం



ఒక కుటుంబం. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా డ్యూటీ లను నిర్వర్తించాలని, రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విధులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ, యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదు అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చు అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో లో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అధికారులు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్,వామన మూర్తి, సంపత్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గోన్నారు.

## ఓ నిరుపేద కుటుంబానికి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేయూతనందించారు



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : కర్లపాలెం మండలం పేరళి గ్రామానికి చెందిన దోమతోటి సందీప్ అనే యువకుడు ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ గత కొంతకాలం క్రితం విద్యుత్ స్తంభంపై విద్యుత్ షాక్ కు గురయ్యారు. సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇటీవల మృతుని తల్లి ప్రజా విజ్ఞప్తుల వేదికలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. చలించి పోయిన జిల్లా కలెక్టర్ ఇరువురి అధికారులను విచారణకు ఆదేశించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉండడం, కుటుంబానికి జీవనోపాధి లేక ఇబ్బంధులు పడటంతో ఎలాగైనా ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మృతుని సోదరుడు దోమతోటి సునీల్ కుమార్ కు పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాన్ని కల్పించి ఆ కుటుంబానికి అండచూపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కమాటీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. తక్షణమే ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ స్వయంగా సునీల్ కుమార్ కు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజదిబోరా, తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి



రేపల్లె ,( జనం రిపోర్టర్ ) : టిడ్కో ఇళ్ళు పూర్తిచేసి ఇవ్వకుండా లబ్ధిదారులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు...నిర్మాణదశలో ఆగిపోయిన టిడ్కో అపార్ట్మెంట్స్ ని సిపిఎం బృందం పరిశీలించడం జరిగింది...రేపల్లె పట్టణంలో ఇతర స్థానిక సమస్యలు పరిష్కరించాలని మార్చి 24వ తేదీ మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకి ప్రజలు సమస్యలపై అర్జీలతో రావాలని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ పిలుపునిచ్చారులి.... సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆర్వపల్లి వద్దా నిర్మాణం పనులు ఆగిపోయన టిడ్కో అపార్ట్మెంట్స్ ను పరిశీలించడం జరిగింది.7 సంవత్సరాల క్రితం 12.78 సెంట్లు 1344 మందినీ లబ్ధిదారులుగా ఎంపిక చేసి పనులు ప్రారంభించారు, ఇళ్లు పూర్తిచేసి ఏడాదిలో ఇస్తామని లబ్ధిదారుల దగ్గర 12,500 నుండి ఒక లక్ష రూపాయలు వరకు మున్సిపల్ కార్యాలయంకు డిపాజిట్ చేయించుకున్నారు,కానీ ఏడాదిలో పూర్తి కాకపోవడం తిరిగి గత వైసీపీ ప్రభుత్వంలో కొంతమంది లబ్ధిదారుల పేరుతో బ్యాంకుల దగ్గర సుమారు ఒక్కొక్కరి పేరుతో 5లక్షలు వరకు లోన్లు ప్రభుత్వం తీసుకొంది కానీ కనీసం ఐదేళ్లలో ఒక్క ఇటుక కూడా నిర్మాణం చేపట్టకుండా మోసం చేశారు.బ్యాంకుల్లో గత ప్రభుత్వం చేసిన అప్పులు వల్ల ఎన్పిలా పేరుతో లబ్ధిదారులకు నోటీసులు పంపిస్తున్నారు,వివిధ సంక్షేమ పథకాలకు అకౌంటుల్లో పడే డబ్బులను కూడా వడ్డీలకు జమ చేసుకుంటున్నారు. ఏడు సంవత్సరాలు గడిచిపోయినవి ఈ ప్రభుత్వం రాగానే పని ప్రారంభిస్తుందని ఎదురు చూశారు 9 నెలలు గడిచినప్పటికీ పనులు ప్రారంభించలేదు, ఇక్కడ వాస్తవ పరిస్థితిని చూస్తే సుమారు 300 ఇళ్లవరకు 70 శాతం పనులు పూర్తయినవి,మిగిలిన 1100 ఇళ్లకు సంబంధించి కేవలం బేస్ మట్టం వేసినా ఇనుప సువ్వలు శిథిలావస్థకు చేరి పెద్ద పెద్ద చెట్లతో నిండిపోయి ఉన్నది, నిర్మాణం చేసిన అపార్ట్మెంట్ కూడా వాడుకోలో లేకపోవడంతో పాడవుతుంది. ఇప్పుడు పని ప్రారంభించిన మొత్తం 1344 నిర్మాణం పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలంటే కనీసం 2 లేదా 3 సంవత్సరాలు సమయం పడుతుంది.. అంటే సుమారు 2017లో ప్రారంభమైన టిట్కోఇ ళ్ల నిర్మాణం 2027 కి కూడా పూర్తయ్యే పరిస్థితి కనపడటం లేదు, కానీ గత ప్రభుత్వాలు ఇప్పటి ప్రభుత్వాలు పూర్తి చేసి ఇస్తామంటూ మోసం చేస్తున్నారు, సొంత ఇల్లు నిర్మాణం చేసుకోకుండా హద్దులు కడుతూ పేదలు అనేకమంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు కావున కిక్కు ఇళ్ళ పండ్లు ప్రారంభించాలి.బ్యాంకులకి ప్రభుత్వం జమచేయవలసినా లోన్లు జమచేయాలి మోసపోతున్న లబ్ధిదారులతో కలిసి దశల వారి ఆందోళన చేపడతామని దీనికోసం మార్చి-24వ తేదీ రేపల్లె మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి టిడ్కో లబ్ధిదారులు పూర్తి వివరాలతో తమ ఇల్లు పూర్తి చేయాలని ఆర్జీలు తీసుకుని రావాలని పిలుపునిచ్చారు.టీడ్కో సమస్య కాకుండా సిపిఎం ప్రజాచైతన్య యాత్రలో రేపల్లె పట్టణంలో మా దృష్టికి వచ్చినా జగనన్న కాలనీలో కనీస సదుపాయాలు కల్పించాలనీ, ఇతర సమస్యలపై ప్రజలా భాగస్వామ్యంతో అధికారులపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు,టిడ్కో లబ్ధిదారులు కెవి.లక్ష్మణరావు,కె.ఆశీర్వాథం, బి.ఆగస్టీన్,కే.రమేష్,ఎల్.గోపి,కే.నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు...

## ఎస్సీ వర్గీకరణ బిసి రిజర్వేషన్ 42% ఏకగ్రీవ తీర్మానం చేసి ఉభయ సభల్లో బిల్లును విజయవంతం చేసినందుకు

### తమ సంతోషలను వ్యక్తం సేసిన కాంగ్రెస్ నాయకులు....



రామగుండం:( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 19. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ 42% ఏకగ్రీవ తీర్మానం చేసి ఉభయ సభల్లో బిల్లును విజయవంతం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, సహచర మంత్రులు బట్టి విక్రమార్క కి, ఉత్తంకుమార్ రెడ్డి కి, శ్రీధర్ బాబు కి, దామోదర్ రాజనర్సింహా కి, పొన్నం ప్రభాకర్ కి, సీతక్క కి, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి శుభాకాంక్షలు, ధన్యవాదములు తెలియజేస్తూ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించి, అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సీనియర్ కార్పొరేటర్ కొలిపాక సుజాత హాజరై మాట్లాడుతూ.. ఈరోజు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం తెలిపినందుకు రేవంత్ రెడ్డి కి చారిత్రాత్మక 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి న్యాయం లభిస్తుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 సెక్షన్ 9 ప్రకారం జాతీయ కమిషన్ సంప్రదించి, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి అందరికీ సమానమైన అవకాశాలు కల్పించినందుకు కృషిచేసిన, సీఎం రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ బిల్లు 42% పెంచి ప్రజల గుండెల్లో చెరగరాని ముద్ర వేసి రిజర్వేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, దేశంలోనే ఎవరూ చేయలేని సాహసపతమైన నిర్ణయాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారు.జోడయాత్ర ద్వారా రాహుల్ గాంధీ ఇచ్చిన ఆమె ప్రకారం కుల గణన చేపట్టి, ప్రతిఘటన ఘనంగా చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఉభయసభల్లో విజయవంతం కావడానికి కీలకపాత్ర పోషించిన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శిరస్సు వంచి వందనాలు చేయడం జరుగుతుందని, రానున్న స్థానిక సంస్థ లో విద్య ఉద్యోగాలలో ప్రవేటు రంగాలలో కూడా ఈ రిజర్వేషన్ ప్రక్రియ ఉంటుందని తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు, బిసి రిజర్వేషన్ బిల్లుకు సహకరించిన మంత్రుల అందరికీ, పార్టీల అతీతంగా సహకరించిన నాయకులందరికీ 30 ఏళ్లుగా పోరాటం నిర్వహించిన మందకృష్ణ మాదిగ కి ఉద్యమ అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాల్వ లింగస్వామి, దిటీ బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, సుతారి లక్ష్మణ్ బాబు, సాంబమూర్తి ఉమా, చుక్కల శ్రీనివాస్, దంత శీను, కొమ్ము వేణు, కలవల సంజీవ్, గుణముక్కుల తిరుపతి, ధూళికట్ట సతీష్, గుంపుల తిరుపతి, హనుమ సత్యనారాయణ, మారంగుల రమేష్, ఆడెపు రవి, గుమ్మడి రవి, ఆడెపు దశరథం, సింహాచలం, కనుకుంట్ల అశోక్, అల్లి శంకర్, దొంతుల కిరణ్, గుండేటి శంకర్, బాబు మియా, నజుముద్దీన్, కన్నూరి శ్రీనివాసరెడ్డి, కౌటం సతీష్, చింతల రాజిరెడ్డి, లంబు సత్యనారాయణరెడ్డి, కీర్తి నాగరాజు, మోహిత్ సన్నీ, ఇంట్లో ఓదెలు, గాజుల కిరణ్, శోభ, శాంతి, సాయి, మాధవి, రజిత, లలిత, లీలావతి, కుంట సది, ఈదునూరి మల్లేష్, ఇదినూరి రవి ,పెగడపల్లి రమేష్, కొండ్ర కుమార్, గౌస్, డేవిడ్, సొల్లు రామస్వామి, వంశీ, శ్రీనివాస్, తో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కంచర్ల అవినాష్ ఏకగ్రీవ ఎన్నిక

బాపట్ల జిల్లా:-( జనం రిపోర్టర్ ) : బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కంచర్ల అవినాష్ ను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు స్నేహశీలి మృదు స్వభావి అయినా కంచర్ల అవినాష్ గతంలో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండు పర్యాయములు పనిచేశారు మరల బుధవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కంచర్ల వినేషను పలువురు ప్రముఖులు అవినాష్ మిత్రమండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు...

## వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు



బాపట్లజిల్లా:-( జనం రిపోర్టర్ ) : బాపట్ల మండలం వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పులుగు భాగ్యరాజు మర్యాదపూర్వకంగా బాపట్ల శాసనసభ్యులు వేగేసన నరేంద్ర వర్మ రాజు ను కలిసి పుష్పగుచ్చం అందించారు

## మంత్రి కి యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కోసం

### వినతి పత్రం అందజేసిన, గోకుల్ నగర్ యాదవ సంఘం సభ్యులు....



రామగుండం:( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 19.బుధవారం కల్వచర్ల గ్రామ పరిధిలోని, గోకుల్ నగర్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు ని హైదరాబాద్ లో కలిసి, కల్వచర్ల గ్రామంలో సుమారు 200 యాదవుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గతంలో నిర్మించిన కుల సంఘం గదులు శిథిలావస్థకు చేరడం, ప్రస్తుత జనాభా పెరుగుదల వల్ల దానిని వినియోగించలేకపోతున్నాము అని తెలుపుతూ, కుల సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఉన్న భూమిలో మిని ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి, ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది, సెంటినరీ కాలనీ లో మేకల మార్కెట్ లో జీవనోపాధి పొందుతున్న వారు ప్రస్తుతం ఉన్న స్థలంలోనే రేకుల షెడ్ వేసుకోవడానికి అనుమతులు ఇప్పించాలని, శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ వారు విన్నవించగా మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ, అర్జీ -3 జనరల్ మేనేజర్ తో మాట్లాడటం జరిగింది. అలాగే తప్పకుండా యాదవ సోదరుల కోసం మినీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని తెలిపారు. అనంతరం మంత్రి ని యాదవ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కొయ్యడ కిష్టయ్య ,ఓర్రే సదయ్య, బనుక అంజయ్య, మేకల ఓదెలు, శీలం లక్ష్మయ్య, శీలం కొమురయ్య, బుట్టి రాజయ్య, కురుమల్ల కుమార్, చిగురు సూర్యం, మేకల మారుతి పాల్గొన్నారు.

## సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేద్దాం సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్




వనపర్తి జిల్లా ప్రతినిధి( జనం రిపోర్టర్ ) : సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 23న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే వంద సంవత్సరాల వేడుకలు అలాగే బహిరంగ సభను విజయవంతం చేద్దామని సిపిఐ అమరచింత పట్టణ కార్యదర్శి ఏ భాస్కర్ అన్నారు. ఈ మేరకు ఆయన మండలంలోని కొంకలవాని పల్లి గ్రామంలో గ్రామ సిపిఐ నాయకులతో కలిసి బహిరంగ సభకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 100 సంవత్సరాల కాలంలో ఆనాడు దేశ స్వాతంత్రం కోసం మొదలుకొని నేటి వరకు పాలక ప్రభుత్వాలు చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు ఎదు రెడ్డి ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోరాడి సిపిఐ ఉద్యమ పార్టీగా నిలిచిందన్నారు. సిపిఐ కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులువెంకటేష్, బలరాజ్,అంకె శ్రీను, కృష్ణయ్య, రాము,చిన్న పాల్గొన్నారు.

## 40 లక్షల ఎంపీ నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : ప్రజల దాహార్తిని తీర్చేందుకు పార్లమెంటు సభ్యులు కనకమెడల రవీంద్ర కుమార్ తన ఎంపీ నిధులనుండి 40 లక్షల రూపాయలు మంజూరు చేయడం అభినందనీయమని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మాత్యులు అనగానిసత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని నగరం మండలంలో మీసాల వారి పాలెం లో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 40 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపార్లమెంటు సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్ గ్రాంట్ ద్వారా 40 లక్షల రూపాయలతో నగరం మండలం మీసాలవారిపాలెం గ్రామంలో వాటర్ ట్యాంక్ కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అనగాని శివప్రసాద్ గారు, ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ నగరం మండల ఎంపీడీవో, నగరం మండల టీడీపీ అధ్యక్షులు చింతల సుబ్బారావు, ఆళ్ల పూర్ణ మరియు తదితరులు...

## పెదకాకాని శివాలయములో వాయిదా పడిన

### ఇ-టెండరు, సీల్డ్‌టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు



పెదకాకాని( జనం రిపోర్టర్ ) : శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం, పెదకాకానికి సంబంధించి **2025-2026** మరియు **2026-2027** ఆర్థిక సంవత్సరములకు సంబంధించి మిగిలిన వివిధ ఇ-టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు బుధవారం ఉదయం గం.**11.00** నుండి దేవస్థాన కళ్యాణ మండపం నందు నిర్వహించినారు. బహిరంగ వేలం లో పాల్గొన్న పాటదారులు సరైన ధరలు కొడ్ చేయనందున బహిరంగ పాటలను తిరిగి ది.**27/03/2025** గురువారం నిర్వహించడం జరుగునని ఆలయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ తెలిపారు. పాటలకు పర్యవేక్షణ అధికారిగా అమరావతి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కోగంటి సునీల్ కుమార్ పాల్గొన్నారు. సదరు పాటలకు సంబంధించిన లైసెన్సు హక్కుల షెడ్యూల్స్‌ను ది.**24.03.2025** సోమవారము నుండి **26.03.2025** బుధవారం వరకు కార్యాలయ పనివేళలు ఉదయం గం. **9.00** నుండి సాయంత్రం గం.**6.00** వరకు పొందవచ్చునని, ది.**27.03.2025** గురువారము ఉదయం గం.**10.00** లోపు టెండరు షెడ్యూల్స్‌ను కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు నిబంధనలకు లోబడి దాఖలు చేయు ఆవకాశం కలదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. గోగినేని లీలాకుమార్. ఉపకమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

## నవోదయ 2,0 పై అవగాహన సదస్సు



రేపల్లె (జనం రిపోర్టర్) : రేపల్లె మండలంలో గల " " కేటగిరీ కింద గల గుడ్డికాయాలంక గ్రామము నందు నవోదయం 2.0 ప్రోగ్రామ్ కింద గ్రామ సచివాలయం నందు యుత గ్రామ సర్పంచి గ్రామ పి ఆర్ ఓ కార్యదర్శి మరియు సచివాలయ ఉద్యోగులతో కలిసి , బుధవారం ఎక్సైజ్ సీఐ దివాకర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వపు సారాయి ముద్దా యిలు మరియు గ్రామ ప్రజలకు సారాయు తయారు చేయుట , వినియోగించుట , చట్టరీత్యా నేరము అనియి ,దానివలన కలుగు అనర్ధములు తెలియ పరచుచు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దివాకర్ ,తమ సిబ్బంది తో కలిసి అవగాహనా సదస్సు నిర్వహించినారు , మరియు గ్రామములో సారాయు తయారు చేయుట , వినియోగంచుట మొదలగు వివరములు మా కార్యాలయ ఫోన్ నెంబర్ :08648-222954 , సమాచారము అందించగలరనియు , వారి వివరములు గోప్యంగా ఉంచగలమని కోరుతూ తెలియపరచటంమైనది

## పని చేయని ఆధార్ సెంటర్ ! బోదిబోమంటున్న ప్రజలు !



నార్పల / జనం న్యూస్: మండల కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలకు అంతరాయం కలిగి ఇప్పటికి 15 రోజులు నుండి సర్వర్ పని చేయక ఆధార్ కార్డ్ సెంటర్ పనిచేయడం లేదు. దీనివలన గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రతిరోజు పోస్ట్ ఆఫీస్ దగ్గరికి వచ్చి ఆధార్ సెంటర్ పనిచేయడం లేదని తిరిగి వెళ్లడం జరుగుతోందని తెలిపారు. ఆధార్ సర్వర్ 15 రోజుల నుండి పనిచేయడం లేదని ఒకసారి, ప్రింటర్ పని చేయలేదని ఒకసారి, ఆధార్ పరికరాలు పనిచేయలేదని ఇలాంటి కారణాలతో ప్రజలను తిప్పి వెనక్కి పంపుతున్నారన్నారు. గమ్మత్తైన విషయం ఏమిటంటే ఆధార్ సెంటర్ ను నిర్వహించే నిర్వాహకులు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తమ విధులను పూర్తి చేసుకుని మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంకాలం 7 గంటల వరకు మాత్రమే సెంటర్ ని నిర్వహిస్తుండటం వలన రోజుకు ఆధార్ సర్వర్ బాగా పనిచేస్తే కేవలం 25 నుంచి 30 మంది మాత్రమే ఆధార్ అప్డేట్ చేస్తున్నారని తెలిపారు. సిపిఐ పార్టీ తరపున ఆధార్ సెంటర్ ను ఉదయం 9 నుంచి సాయంకాలం 5 వరకు నిర్వహించేలా చేయాలని, ప్రత్యేకించి ఆధార్ కార్డులను తీయుటకు ఒక శాశ్వత ఆపరేటర్ ను నియమించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కాబట్టి అధికారులు వెంటనే స్పందించి ఆధార్ సెంటర్ నిర్విరామంగా పనిచేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్, సిపిఐ సహాయ కార్యదర్శి చాపల రామాంజి, పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్, నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద సూరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డివిజనల్ పంచాయతీ అధికారి విజయ కుమార్ రెడ్డి



నార్పల / జనం న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డివిజనల్ పంచాయతీ అధికారి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 వ సంత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు, కొళాయి పన్నులు, అంగడి లైసెన్సులు మొదలగు వాటికి సంబంధించిన వివరాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పన్నులను వసూలు చేసిన రికార్డులను పరిశీలించారు. అనంతరం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము ద్వారా తడి చెత్త నుండి వర్మీ కంపోస్టుని తయారు చేయాలని, పొడి చెత్తని అమ్మడం ద్వారా వచ్చిన డబ్బులతో పంచాయతీ అభివృద్ధిని చేయాలని సూచించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును శ్రద్ధా సక్తులతో నిర్వహించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది అందరూ కలిసి ఇంటి పన్నులు వసూలు చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల, సచివాలయాల సెక్రటరీలు చరణ్, శ్రీనివాసుల, పరశురాం, మేజర్ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ పెన్నయ్య, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం.



పొన్నూరు మార్చి 19. జనం రిపోర్టర్:చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని టెక్స్టైల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధన రావు చిలుకోటి అనే అధ్యాపకుడికి టెక్స్టైల్ టెక్నాలజీ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్డీ పట్టా అందించిందని వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "క్యారక్టరైజేషన్ ఆఫ్ టైఫా అంగస్టిఫోలియా ఏ లీఫ్ ఫైబర్స్ ఎక్స్ట్రాక్టెడ్ బై కెమికల్ ప్రాసెస్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ టెక్నికల్ టెక్స్టైల్స్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కెమికల్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రమేష్ నాయుడు గైడ్గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 1 ఎస్సీఐ, 1 స్కోపస్ పేపర్ పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధన రావు చిలుకోటిను వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారి ఆదేశాలతో



సింగనమల(జనం రిపోర్టర్) :రెండవ రోజు కొనసాగిన "సైబర్ ఇతర నేరాలలో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ " పై వర్క్ షాప్ లో నిర్వహించారు లి సైబర్ నేరాల దర్యాప్తులో పాటించాల్సిన మెళకువలపై హైదరాబాద్ నుండి వచ్చిన సైబర్ ఇన్స్పెక్టర్ రామాంజినేయులచే అవగాహన , సైబర్ నేరాల కేసుల ఛేదనలో ప్రతీ అంశాన్ని కీలకంగా తీసుకోవాలని... సాంకేతిక నైపుణ్యం అనేది నిరంతర ప్రక్రియ ద్వారా లభిస్తుందని సూచించారు, ఈ వర్క్ షాపులో పలువురు డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు, సైబర్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల కు తూట్లు



మొగల్తూరు మార్చి 18 జనం రిపోర్టర్ :ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మొగల్తూరు మండలంలో ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులను ఆటోల్లోనూ, టాటా మ్యాజిక్ వంటి వాహనాల్లోనూ పరిమితికి మించి రవాణా చేస్తున్నారని మొగల్తూరు మండల మాల మహానాడు అధ్యక్షుడు ఇంజేటి కుమార్ స్వామి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం విద్యార్థులు యొక్క భద్రత చూడకుండా ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాల్లో విద్యార్థులను తరలిస్తున్నారని దీనిపై పర్యవేక్షణ



చేయవలసిన రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని, ఈ ప్రైవేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో నడిచే వాహనాలపై అధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. పరిమితికి మించి విద్యార్థులను ఆయా వాహనాలలో ఎక్కించడం వలన విద్యార్థులు సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకుంటారా అనేదానిపై కూడా రవాణా శాఖ అధికారులు ఆలోచించాల్సి ఉంది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు స్పందిస్తున్న రవాణా శాఖ అధికారులు ముందుగానే స్కూల్స్ నడిపే వాహనాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలు ఎంతవరకు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకుంటున్నాయి, అదే మాదిరిగా స్కూల్స్ యాజమాన్యాలు ఎంతవరకు రవాణా శాఖ నిబంధనలు పాటిస్తున్నాయి అనేదానిపై జిల్లా రవాణాశాఖ అధికారులు వెంటనే విచారణ చేయాల్సి ఉంది.

## ప్రజలకు తోడుగా, కార్యకర్తలకు అండగా ఉండండి



(జనం రిపోర్టర్) :శింగనమల వైయస్సార్సీపి నాయకులు భరోసా ఇచ్చిన వైఎస్ జగన్ తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఇవాళ బుధవారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన శింగనమల మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో మరియు పలువురు నాయకులను మాజీ సీఎం వైయస్ జగన్ కు ఆలూరు సాంబశివరెడ్డి పరిచయం చేశారు. జగనన్నకు పుష్పగుచ్ఛం అందజేసిన శింగనమల మండల మండల కేంద్రానికి చెందిన పలువురు వైయస్సార్సీపి నాయకుడు ఈ సందర్భంగా తనను కలసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ. పార్టీ కోసం కష్టపడాలని.. ప్రజలకు తోడుగా, కార్యకర్తలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు.శింగనమల మండల కో-ఆప్షన్ సభ్యులు. అలీభాష , మాజీ యూత్ కన్వీనర్ జెల్లీ.శ్రీనివాసులు యాదవ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు బెస్త వెంకటనారాయణ, జిల్లా యువజన విభాగ కార్యదర్శి కొప్పెర్ల నాగవర్ధన్ రెడ్డి, మాజీ యూత్ కన్వీనర్ దుద్దుకుంట భాస్కర్ రెడ్డి, మాజీ డీలర్ లగ్గిశెట్టి రాజు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ రఫీ ( చిట్టి ) మైనార్టీ నాయకులు బొంకు పక్రుద్దీన్, అబ్దుల్లా, ఆటో దాదు, తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరులో షాహిద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :షహీద్ భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలో శివాలయం దగ్గర సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ పిడిఎస్ యు పి వై ఎల్ పి యు సి ఐ సంఘాల ఆధ్వర్యంలో సభ పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య వక్తలుగా పార్టీ రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ, టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, పార్టీ జిల్లా కార్యదర్శి %జ% హనుమంతు, పార్టీ డివిజన్ నాయకులు సి రాజు, కె రాజన్న, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ఎం అంజి, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి భాస్కర్, బీడీ సంఘ%శీ% జిల్లా అధ్యక్షులు ఎ సామెలు, మాట్లాడుతూ దేశంలో షహీద్ భగత్ సింగ్ మరణించి 94 సంవత్సరాలు అయిన సరే మార్పు జరగ లేదని అన్నారు. 1919 ఏప్రిల్ 13 న పంజాబ్ లోని జలియాన్ వాలా బాగ్ లోని మైదానం లో 25 వేల మంది ప్రజలతో సభ జరుగుతుండగా బ్రిటిష్ వారు విచక్షణారహితంగా కాల్పులు జరుపగా 1000 మంది మరణించారు. అప్పుడు భగత్ సింగ్ వయస్సు 12 సంవత్సరాలు ఉచకోత జరిగిన స్థలానికి భగత్ సింగ్ వెళ్లి %ఖ% చిన్న వయస్సు లో చలించి పోయి బ్రిటిష్ వానిపై ప్రతీకారం పెంచుకొని గొప్ప దేశభక్తుడి గా పరణితి చెందాడు అతర్వాత పార్లమెంట్ లో పొగ బాంబు వేసి పారిపోకుండా అక్కడే ఉండి బ్రిటిష్ వారికి మీరు మా దేశాన్ని విడిచి వెళ్లి పోవాలని చెప్పాడు. అలాంటి విప్లవ వీరుడు భగత్ సింగ్ యొక్క ఆశయాలను మనం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరు భగత్ సింగ్ ఆశయాలను పాటిస్తేనే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు . కార్యక్రమంలో టి యు సి ఐజిల్లా నాయకులు, పార్టీ మండల నాయకులు కురుమన్న, చింతలన్న, వెంకటయ్య, చెన్నయ్య, ప్రేమరత్నం, ఏసన్న,మురళి అరునోదయ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా నాయకులు విజయ్, రాజు, రాజన్న, కిరణ్ అమిర్, సత్యన్న, మైను,యేసు బీమన్న,తదితరులు పాల్గొన్నారు.



## తరిమెల బైపాస్ కెనాల్ కాలువ పనులకుతక్షణమే నిధులు కేటాయించాలి పాళ్యము నారాయణస్వామి



సింగనమల(జనం రిపోర్టర్) :సీపీఐ జిల్లాసహాయకార్యదర్శిసింగనమల మండలం తరిమెల సిపిఐ గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశం జరిగినది ఈ శాఖామహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యంనారాయణస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ హాజరు కావడం జరిగిందిఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యము నారాయణ స్వామిమాట్లాడుతూ,జిల్లావ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులైన తుంగభద్ర, హంద్రీనీవా ప్రాజెక్టులకునిధులులేకకాలువల పునరుద్ధరణ జరగక కాలువలో కంప చెట్లు పిచ్చి మొక్కలతో నిండినికర జలాలు కూడా సరిగా అందడం లేదు అందుకోసం



ప్రాజెక్టుల క్రిందఉన్న కాలువలు పునరుద్ధరణ కోసం నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలి. వచ్చే ఖరీఫ్ కాలానికి కాలువలు క్లీనింగ్ పూర్తిచేస్తే చివరి ఆయుకట్టు వరకు పంటలు పండించుకోవడానినికి అవకాశం ఉంటుంది మరియు తరిమెల బైపాస్ కెనాల్ కాలువ చాలా అధ్వానంగా ఉంది ఆ కాలువ పూర్తి చేస్తే తరిమెల కల్లుమడి గ్రామాలతోపాటు దాదాపుగా 30 గ్రామాల్లో త్రాగునీరుకు,సాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావుల్లో ఊట జలాలు పుష్కలంగా ఉంటాయి. బైపాస్ కెనాల్ కాలువ గతంలోని నిధులు ఉన్న పాలకుల శాపం వలన నిధులు వినియోగించలేదు ఇప్పటికైనా తరిమెలల బైపాస్ కెనాల్ కాలువనును పూర్తిచేయాలని మరియు జిల్లాలోని ప్రతి ఎకరంకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలని సిపిఐగా డిమాండ్ చేస్తున్నాం రైతుల పరిస్థితి వర్షాకాలంలోనూ పంటల పండకఅప్పుల పాలై నారుమరియు రభీలో కూడా సాగునీరు అందక విద్యుత్ కోతలతో పంటలు నష్టపోతున్నాయి అందుకోసం ప్రభుత్వం రైతుల పైన దృష్టి సారించాలి పండించే పంటలకు మద్దతు ధర వచ్చే విధంగా కృషి చేయాలని జిల్లాలో డ్రైలాండ్ ఆర్టికల్చర్ లో విరివిగా రైతులకు మంచి మొక్కలు అందించి సరైన టైంలో బిల్లులు కూడా అందించాలని పేదలందరికి సంక్షేమఫలాలు అంధరికి అందించాలనిసిపిఐగా డిమాండ్ చేస్తున్నాం.సీపీఐ నూతనగ్రామకమిట "శాఖాకార్యదర్శి"వేంకటేశ్వరరెడ్డి,సహాయకార్యదర్శి-రాజశేఖర్,దోడ్డెన్న తొమ్మిదిమందికమిటిసభ్యులనుఎన్నుకోవడముజరిగింది.ఈ కార్యక్రమములో మధుయాదవ్ ,చేనేతమధు,చికెన్ బాషా,వేంకటేశ్వరరెడ్డి,మసూద్ వలి,బాషా, రామాంజి,దుబ్బన్న,శ్రీనివాసులు,ఈశ్వరమ్మ,పార్వతమ్మ,అల్లాబి,ఆదెన్నతదితరులుపాల్గోనడమైనది.

## అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన ఎస్సీ వర్గీకరణ



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :ఈరోజు హనుమకొండ జిల్లా హసనపర్తి మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పద్మశ్రీ పురస్కార్ అవార్డు గ్రహీత సబ్బండ కులాల స్ఫూర్తి దాత మందకృష్ణ మాదిగ గారికి పాలాభిషేకం చేశారు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గత 30 సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అంతేకాకుండా ఎమ్మార్పీఎస్ ఉద్యమం తో పాటు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సామాజిక ఉద్యమాల ను నడిపిన మనసున్న మహారాజు మందకృష్ణ మాదిగ అని అన్నారు చిన్నపిల్లల గుండె జబ్బుల ఉచిత ఆపరేషన్ల కోసం పోరాటం చేసి ఇదే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించిన మహోన్నతమైన వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అన్నారు వృద్ధులకు వితంతువులకు, ఒంటరి మహిళలకు వికలాంగులకు పెద్దకొడకై పెన్షన్ కోసం అప్పటి ప్రభుత్వాలను నిలదీసి వారికి పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టించిన గొప్ప మహనీయుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు, ఉమ్మడి రాష్ట్రంలో పేదల కోసం ఆకలి కేకల పోరాటం చేసి రేషన్ కోట సగటు మనిషికి నాలుగు కిలోలు ఉన్న బియ్యాన్ని 6 కిలోలు బియ్యాన్ని ఇప్పించిన దానిలో అన్నగారి సహాయ సహకార లేనని అన్నారు అంతేకాకుండా ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలు బలిదానం చేసిన వ్యక్తుల కుటుంబాలకు తెలంగాణ రాకముందే తెలంగాణ తల్లుల కడుపుకోత మహాసభ జరిపి తెలంగాణ కోసం చనిపోయిన ప్రతి కుటుంబానికి ఇంటికొక ఉద్యోగం 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇప్పించిన దయార్థ గుణం గల వ్యక్తులలో ఒకరుగా ఇప్పించినటువంటి గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగని అన్నారు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం పుట్టిన ఉద్యమం సమాజం కోసం ఇన్ని మంచి పనులను మానవతా దృక్పథంతో పనిచేసినందుకు కేంద్ర ప్రభుత్వం మొన్నటికి మొన్న పద్మశ్రీ పురస్కార్ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు ఈ 30 ఏళ్ల ప్రజా ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయమేనని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి నిన్నటి రోజున అసెంబ్లీలో ఏకసభ్య తీర్మానం చేసినటువంటి బిల్లు గౌరవ శ్రీ మందకృష్ణ పోరాట ఫలితంగానే సాధించామని అది వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసినటువంటి అమరవీరులకే అంకితమని అన్నారు పాల్గొన్నవారు ఆరేపల్లి పవన్ మాదిగ మేకల రమేష్ మాదిగ రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ బొక్క సాంబరాజు మాదిగ బోడ యుగంధర్ మాదిగ మేకల సదానందం మాదిగ మట్టెడ వెంకట్ మాదిగ సందెల కొర్నేలు మాదిగ చింతగట్టు మాజీ సర్పంచ్ మోటపోతుల చంద్ర మొగిలి గౌడ్, రేణిగుంట్ల రమేష్ మాదిగ మేకల తిరుపతి మాదిగ తాళ్ల తిరుపతి మాదిగ బోడ బాబు మాదిగ ఆకారపు డీలర్ రాజు మాదిగ దుర్గయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో పని చేస్తున్న కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలి... తొలగించిన కార్మికులను పని లోకి తీసుకోవాలి.... ఏఐటీయూసీ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డిమాండ్...



రామగుండం:(జనం రిపోర్టర్) :అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర కమిటీ ఆధ్వర్యంలో... కరీంనగర్ జిల్లా సహాయ కార్మిక కమిషన్ ఎస్ వెంకట రెడ్డి ని కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో పని చేసే కాంట్రాక్టు కార్మికులకు జీవో ప్రకారం జీతాలు ఇవ్వకుండా శ్రమ దోపిడి చేస్తూ, అన్యాయంగా కార్మికులను పనులలో నుండి తొలిగించారని, కార్మికుల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నా కాంట్రాక్టర్ పై ఛర్యాలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈసందర్భంగా రామగుండం నగర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్ లు మాట్లడుతూ... కాంట్రాక్టు కార్మికుల కు ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా ఆర్థిక శ్రమా దోపిడీ చేస్తూ, నెలకు పదకొండు వేలు రూపాయలు మాత్రమే ఇస్తూన్నా కాంటాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. పి ఎఫ్, ఇ ఎస్ ఐ కార్డ్స్ ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి ఉంది . తొలగించిన కార్మికులను ఉద్యోగం లోకి తీసుకోవాలని, లేకుంటే మెడికల్ కాలేజ్ ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రత్యేక అధికారి చే విచారణ చేయించి సదరు కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలని, ఏఐటీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్ లు డిమాండ్ చేశారు.

## ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్స్ ను వెంటనే సరి చేయాలి.... అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ.....



రామగుండం:జనం రిపోర్టర్: రామగుండం: మార్చి 19.ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్స్ ను వెంటనే సరి చేయాలని, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. నగరంలోని 11వ. డివిజన్, 33వ డివిజన్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను అదనపు కలెక్టర్ పరిశీలించి,



ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్స్ ను వెంటనే సరి చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గతంలో నిర్మించిన రోడ్డుపై గల మ్యాన్ హెూల్స్ లోపలికి కుంగిపోయి పిచ్చి మొక్కలు పెరగకుండా మ్యాన్ హెూల్స్ పై కప్పులను సరిచేయాలని అన్నారు.గోదావరిఖని లోని ప్రశాంత్ నగర్ లోని మల్కాపూర్ చెరువును అదనపు కలెక్టర్ పరిశీలించారు. చెరువుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మల్కాపూర్ చెరువు అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ రామగుండం పోలీస్ కమిషనర్ ను కలిసి ఆస్తి పన్ను వసూలు పై చర్చించారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఈఈ రామణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి : సోషల్ మీడియా కో కన్వీనర్ మనోజ్ కట్ట యాదవ్



ఇబ్రహీంపట్నం, మార్చి 19 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్రానికి ప్రజాస్వామిక విలువలు, సామాజిక న్యాయం, సమతాహక్కులను పునరుద్ధరించిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలంగాణ ప్రదేశ్ కమిటీ సోషల్ మీడియా కో కన్వీనర్ మనోజ్ కట్ట యాదవ్ అన్నారు. బీసీల హక్కులను కాపాడేందుకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న చారిత్రక నిర్ణయం రాష్ట్ర అభివృద్ధిలో ఓ మైలురాయని, ఈ నిర్ణయం వల్ల బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగి, వారికీ సమాన అవకాశాలు అందించబడతాయని, ఇది కేవలం ఓ గౌరవ ప్రదానం కాదు, వారి హక్కులను తిరిగి ఇవ్వడమే అని ఆయన పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మార్పు ప్రజా సంకల్పం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సామాన్యుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. బీసీల పట్ల అపారమైన ఆదరణ రాజకీయాల్లోనూ, ప్రభుత్వ రంగాల్లోనూ బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించడానికి చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని, తెలంగాణకు గర్వకారణంగా దేశంలోనే బీసీలకు అత్యధిక రిజర్వేషన్ కల్పించి, తెలంగాణను న్యాయసమ్మత మార్గంలో ముందుకు తీసుకెళ్తున్నారని, నిజమైన పోరాట యోధుడుగా, స్టూడెంట్ లీడర్గా, యువ నాయకుడిగా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, ప్రజల హక్కుల కోసం గళమెత్తిన ధైర్యశాలి అని మనోజ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, ఇంకా అనేక సామాజిక మార్పులు తెచ్చి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపేందుకు ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నానని తెలంగాణ ప్రదేశ్ కమిటీ సోషల్ మీడియా కో కన్వీనర్ మనోజ్ కట్ట యాదవ్ పేర్కొన్నారు.

## 40 లక్షల ఎంపీ నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన



రేపల్లె, జనం రిపోర్టర్ :ప్రజల దాహార్తిని తీర్చేందుకు పార్లమెంటు సభ్యులు కనకమెడల రవీంద్ర కుమార్ తన ఎంపీ నిధులనుండి 40 లక్షల రూపాయలు మంజూరు చేయడం అభినందనీయమని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మాత్యులు అనగానిసత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని నగరం మండలంలో మీసాల వారి పాలెం లో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 40 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపార్లమెంటు సభ్యులు కనకమెడల రవీంద్ర కుమార్ గ్రాంట్ ద్వారా 40 లక్షల రూపాయలతో నగరం మండలం మీసాలవారిపాలెం గ్రామంలో వాటర్ ట్యాంక్ కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అనగాని శివప్రసాద్ గారు, ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ నగరం మండల ఎంపీడీవో, నగరం మండల టీడీపీ అధ్యక్షులు చింతల సుబ్బారావు, ఆళ్ల పూర్ణ మరియు తదితరులు...

## ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రెండోరోజు ఆటలపోటీలు ప్రారంభం.. ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,మార్చి 19 : విజయవాడ మున్సిపల్ స్టేడియంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ సభ్యులకు రెండవ రోజు జరుగుతున్న ఆటల పోటీలలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సభ్యులకు బ్యాడ్మింటన్, త్రోబాల్, క్యారమ్స్, టెన్నికాయిట్, షాట్‌పుట్, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, టెన్నిస్, టగ్ ఆఫ్ వార్,పరుగుపందెం పోటీలు




నిర్వహించడం జరుగుతున్నది నిత్యం ప్రజాక్షేత్రంలో పాలనదక్షతను నిర్వహిస్తూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా అనునిత్యం కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే ఎమ్మెల్సీ సభ్యులకు ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తున్నయని మంచి ఆహ్లాదకర వాతావరణంలో రాష్ట్ర నలుమూలల నుంచి అందరూ ఒకే చోట మున్సిపల్ స్టేడియం వేదికగా ఈ క్రీడలలో పాల్గొనడం సంతోషాన్ని కలుగజేస్తుందని తెలియజేశారు.

## అడవి ఆవుల బారినుంచి రైతులకు రక్షణ కల్పిస్తాం : అడవి ఆవులను గోశాలకు తరలించేందుకు ఏర్పాట్లు : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,మార్చి 19:చందర్లపాడు మండలం సమీపంలోని కృష్ణానది తీరప్రాంతంలో పంట పొలాలను ధ్వంసం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అడవి ఆవులను బంధించి, ప్రత్యేక గోశాలకు తరలించి అన్నదాతలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.చందర్లపాడు మండలం, వెలది గ్రామ సమీపంలో అడవి ఆవుల వల్ల దెబ్బతిన్న పంటలను బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. స్థానిక అధికారులతో కలిసి డ్రోన్ కెమెరాల సాయంతో అడవి ఆవుల సంచార ప్రాంతాలను, పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణా నది తీరప్రాంతంలోని లంక గ్రామాల్లోని అడవుల్లో అడవి ఆవులు సంచరిస్తూ రాత్రి సమయాల్లో సమీప ప్రాంతాల్లో రైతుల పంట పొలాలను, పండిన పంటను ధ్వంసం చేయడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతోందన్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, స్థానిక అధికారులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వెంటనే డ్రోన్ కెమెరాలను ఏర్పాటుచేసి అడవి ఆవులు సంచరిస్తున్న ప్రదేశాలు, ఆవుల మందల జాడలను చిత్రీకరించి, నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ క్రమంలో అధికారులు అడవి ఆవుల సంచారంపై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించారని, వాటిని పరిశీలించి అడవి ఆవుల నియంత్రణకు



చర్యలు తీసుకునేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. అడవి ఆవులను నిపుణుల సహకారంతో పట్టి బంధించి వాటికోసం ప్రత్యేక గోశాలను ఏర్పాటు చేసి, తరలించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను త్వరలో కార్యరూపంలోకి తీసుకొచ్చి అన్నదాతల పంట పొలాలను సంరక్షించే బాధ్యతను తీసుకుంటామని ఆయన తెలిపారు.క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, డీఎఫ్వో జి.సతీష్, చందర్లపాడు తహసీల్దార్ పాల్, ఎన్ఎస్పీ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ కోట వీరబాబు, రైతు సంఘాల ప్రతినిధి రావూరి రమేష్, ఉన్నం నరసింహారావు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత వికాసం కు దరఖాస్తు చేసుకోండి..!!

### రాజీవ్ యువత వికాసం వైపు యువత ఉత్సాహం. నవాబుపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య..




కారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ మార్చి 19( జనం రిపోర్టర్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా అన్ని కులాల వారికి 18 సంవత్సరాలు యువతీ యువకులు అందరూ మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా మిత్రులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ముందుకు వస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి భీమ్ భరత్,స్వయం ఉపాధి కల్పించేందుకు 400000/- వరకు ఆర్థిక సహాయం అందిస్తోంది.. దీనిలో కనీసం 60 % -80% సబ్సిడీ కూడా అందిస్తోంది.. దరఖాస్తు కు కావాల్సినవి 1. ఆధార్ 2. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి (అన్ని కులాల వారికి ) 3. పాన్ కార్డు 4. %ఖుంంజూశీ‌తీ% ఫోటో 5. లబ్ధిదారుడి ఫోన్ నంబర్ ముఖ్య సూచన : ఒక రేషన్




కార్డులోని సభ్యులలో ఒకరికి మాత్రమే అవకాశం కలదు.. ఉపాధి అంశాలు : ఏ.వ్యవసాయ అంశాలు 1.ఎద్దుల బండ్లు 2.ఆయిల్ ఇంజిన్ 3.పంప్ సెట్ 4.ఎయిర్ కంప్రెషర్ 5.పత్తి సేకరణ యంత్రం 6.వేరుషనగ మిషన్ 7.వర్మీ కంపోస్ట్ 8. ఆయిల్ ఫామ్ పంట ఏ.పశుపోషణ 1. గేదెలు 2. ఆవులు 3. డైరీ ఫారం 4. కోడిగుడ్ల వ్యాపారం 5. చేపల వ్యాపారం 6. మేకల పెంపకం 7. పాల వ్యాపారం 8. పౌల్ట్రీ ఫారం 9. గొర్రెల పెంపకం ఏ. సొంత వ్యాపారం 1. ఎయిర్ కూలర్ల వ్యాపారం 2. స్టీల్ సామాన్ల వ్యాపారం 3. ఆటోమొబైల్ షాపు 4. బేకరీ షాపు 5. గాజుల దుకాణం 6. హెయిర్ కటింగ్ షాపు 7. బుట్టల తయారీ షాపు 8. బ్యూటీ పార్లర్ షాపు 9. జనరల్ స్టోర్ 10. ఇటుకలు తయారీ వ్యాపారం 11. డిష్ టీవీ ల దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, యావపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మంగలి లక్ష్మణ్, ఈ కార్యక్రమంలోనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి రావాలని జగన్ మోహన్ రెడ్డి ఈరలక్కప్ప కు భరోసా



మడకశిర (జనం రిపోర్టర్) :తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించిన వైఎస్ఆర్సిపి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర వక్కలిగా సంఘం అధ్యక్షులు రంగేగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి ,మాజీ జెడ్పిటిసి సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్,జిల్లా ఎస్సీ సెల్ జమ్మనపల్లి మూర్తి,మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎంపీపీ కవిత సత్యనారాయణ,సర్పంచ్లు మందలపల్లి సర్పంచ్ అశ్వత్, తిప్పేస్వామి,వైఎస్ఆర్సిపి నాయకులుగుడిబండ, భోజరాజు,శేషాద్రి, నరసింహ,గోపి,ధనుంజయ్,నగేష్, గుడ్డదహల్లి నాగరాజు,లక్ష్మీనారాయణ, వై బి హల్లి బాలకృష్ణారెడ్డి, రెడ్డి మొబైల్స్ బాలు రెడ్డి,వారితో పాటు 20 మంది వైఎస్సార్ సీపీ ముఖ్యమైన నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఈర లక్కప్ప బాగున్నావా అంటూ ఆప్యాయంగా పులకరిస్తూ మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయాలి వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి నా వంతుగా సాయ సహకారలో ఎప్పుడు అండగా ఉంటానని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా అసెంబ్లీకి రావాలని ఎస్ ఎల్ ఈరలక్కప్పకు వైఎస్ఆర్సిపి అధినేత అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. అని చరవాణి ద్వారా మడకశిర వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప తెలియజేశారు

# రీసర్వేలో పారదర్శకతకు పెద్ద పీట..
## : భూ లెక్కలను పక్కాగా తేల్చేందుకే రీసర్వే
## : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,మార్చి 19: జిల్లాలో సమగ్ర భూ సర్వేలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని.. అత్యంత జవాబుదారీతనంతో భూ లెక్కలను పక్కాగా తేల్చేందుకే రీసర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ బుధవారం చందర్లపాడు మండలం, ఉస్తేపల్లి గ్రామ పరిధిలో జరుగుతున్న గ్రామ సరిహద్దుల నిర్ధారణ, రెండోదశ రీసర్వే డేటా సేకరణ కార్యకలాపాలను తనిఖీ చేశారు. రైతులతో ముచ్చటించి రీసర్వేతో భవిష్యత్తులో చేకూరే ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో రీసర్వే కార్యకలాపాలు ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నాయని.. క్షేత్రస్థాయిలో సర్వే, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రీసర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫీల్డ్ గ్రౌండ్ ట్రూతింగ్ పనులతో సహా ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు వెల్లడించారు. రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డుల రూపకల్పనకు కృషిచేస్తున్నామన్నారు. గ్రామ పరిధిలో రీసర్వే కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.క్షేత్రస్థాయి తనిఖీల్లో కలెక్టర్ వెంట నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే, భూ రికార్డులు) టి.త్రివిక్రమరావు, గ్రామ రైతులు, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.(డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## ఎన్టిపిసి మెటీరియల్ గేటు వద్ద ఎస్సై ఉదయ్ కుమార్ తనిఖీ చేపట్టగా బయటపడ్డ 12 కిలోల గంజాయి...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 19.బుధవారం మధ్యాహ్నం 4 గంటల సమయంలో ఎన్టిపిసి ఎస్సై ఉదయ్ కిరణ్ తన సిబ్బందితో ఎన్టిపిసి మెటీరియల్ గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మాల మల్లేశం 33 సంవత్సరాలు కరీంనగర్ అనునతడు సీలేరు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో 12 %ఎస్త్రం% గంజాయి గుర్తు తెలియని వద్ద కొనుగోలు చేసి, తన యొక్క కారు మారుతి ఎస్ ప్రెస్సో లోడ్ చేసుకొని సీలేరు నుండి వయా కొత్తగూడెం, ములుగు, ఏటూరునాగారం మీదుగా,ఎన్టిపిసి ప్రాంతానికి వచ్చి ఇక్కడ లేబర్లకి కొంత మొత్తం అమ్మి సొమ్ము చేసుకొని, మిగిలినది కరీంనగర్లో నివాసముండే తన ఇంటిలో దాచిపెట్టి, తరువాత అమ్ముకుందామని తీసుకవెళ్ళుతుండగా, మార్గం మధ్యలో ఎన్టిపిసి పోలీస్ వారు పట్టుకొని నిందుతుంది వద్ద నుండి 12 కిలోల గంజాయి, కారును స్వాధీన పరుచుకోవడం జరిగిందని ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలకు ఒంటి పూట ప్రారంభం.



పొన్నూరు మార్చి 19. జనం రిపోర్టర్:రాష్ట్ర మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 18 నుండి మే 31వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాలకు ఒంటి పూట నిర్వహిస్తున్నట్లు పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సరికొండ వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 గం.నుండి మధ్యాహ్నం 12 గం. వరకు కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడి టీచర్లకు మే 1నుండి 15 వరకు, ఆయాలకు మే 16 నుండి 31 వరకు 15 రోజులు చొప్పున సెలవులు ప్రకటించినట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు ఒంటి పూట బదులను ప్రకటించటంపై ఆయా కేంద్రాల పరిధిలోని చిన్నారులతో పాటు కేంద్రాల సిబ్బంది,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్టీపీసీ టౌన్షిప్
## కంజరవెన్సి కార్మికులకు న్యాయం జరగాలి....-ఐఎఫ్టియు...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 19. ఎన్టిపిసి టౌన్షిప్ కంజరవెన్సీ విభాగాలలోనీ నాలుగు జోన్స్ లలో పనిచేస్తున్న దాదాపు 100 మంది మహిళలు, పురుష కార్మికులు గత 35 సంవత్సరాల నుండి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇట్టి కార్మికులు ఒక్కొక్క జూన్లలో అనగా ఒకటవ జోన్స్ లో 19 మంది నాన్ ఐఇ కార్మికులు, రెండు ఐ ఇ కార్మికులు పనిచేస్తున్నారు. కానీ ఈ యొక్క జూన్ లో కొత్త టెండర్ లలో మొత్తం కలిపి 16 మందిని చూపిస్తున్నారు. దీని వలన మిగతా కార్మికుల పరిస్థితి ఏంటి...?అలాగే జూన్ 2లో 21 మంది నాన్ ఐఇ కార్మికులు రెండు ఐ ఇ కార్మికులు ఉండాల్సి ఉండగా, ఈ జోన్లో 19 మంది నాన్ ఐఇ కార్మికులు, ఒకటి ఐ ఇ కార్మికులు కొత్త టెండర్లు ఇవ్వడం జరిగినది. జోన్ 3 లో మొత్తం నాన్ ఐ కార్మికులు 27 మంది పనిచేయాల్సి ఉండగా అందులో 18 నాన్ ఐ కార్మికులు, ఒకటి ఐ ఇ కార్మికులను మాత్రమే కొత్త టెండర్ లో పెట్టారు. అలాగే జోన్ 4 లో 24 మంది నాన్ ఐ కార్మికులు, రెండు ఐ ఇ కార్మికులు ఉండగా, ఈ జోన్లో 11మంది నాన్ ఐఇ కార్మికులు, రెండు ఐ ఇ కార్మికులు మాత్రమే ఉన్నారు. ఇట్లా ప్రతి జోన్లలో చాలామంది కార్మికులను తగ్గించి టెండర్లు పిలవడం జరిగినది. దీనివలన గత 35 సంవత్సరాల నుండి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి కార్మికులనుండి, కొంతమంది ఎన్టిపిసి యాజమాన్యం ఆదేశాల మేరకు 60 సంవత్సరాలు పైబడినటువంటి వాళ్ళను డిపెండెంట్ ఉద్యోగం పెట్టుకోమని ఆదేశించడంతో, చాలామంది సీనియర్ కార్మికులు డిపెండెంట్ లు పెట్టుకొని వారు పని మానేసినారు. ఇలాంటి కార్మికుల కొందరిని ఈ యొక్క కొత్త టెండర్లలో పొందపరచలేదు,దీనివలన చాలామంది కార్మికులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. కావున ఈ యొక్క టెండర్ల లో పాత టెండర్లలో ఉన్నటువంటి కార్మికుల అందరిని యధావిధిగా కొనసాగించాలని కోరుచున్నామని,అలాగే 2022లో ఎన్టీపీసీ యాజమాన్యం తో జరిగినటువంటి అగ్రిమెంట్ ప్రకారం 1020/- రూపాయలు 18 నెలల నుండి ఈ యొక్క కార్మికులకు ఇవ్వడం లేదు, ఈ యొక్క కార్మికులకు 18, నెలల ఏరియాస్ వెంటనే చెల్లించాలని కోరుచున్నామని,అలాగే ఈ యొక్క నాలుగు జోన్స్ ఒకటిగానే క్లబ్ చేసి టెండర్ పిలవడం జరిగినది, ఈ ఒక్క టెండరు ఏ రాజేశం అండ్ కంపెనీ కి టెండర్ రావడం జరిగినది, కానీ గత రెండు రోజుల నుండి ఈ యొక్క టెండర్ అవార్డు కాకపోవడంతో ఈ యొక్క కార్మికులు గేటు బయటనే ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. వెంటనే ఈ ఒక్క



టెండర్లు సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఓపెన్ చేయించి, పనులు కొనసాగించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని పై సమస్యలను పురస్కరించుకుని ఎన్టీపీసీ టౌన్షిప్ ఏజి ఎం ఉమేష్ కుమార్ చెడ్డా కి,డిజిఎం ఎల్ ఆర్ ఎస్ రెడ్డి లకు వినతిపత్రం సమర్పించడం జరుగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ , బ్రాంచి కార్యదర్శి బి బుచ్చన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పుట్టపాక స్వామి, డి రవి,ఓ సుధాకర్, డి నర్సయ్య, డి రమేష్, పి శంకర్, ఎడ్ల రవికుమార్, రాయమల్లమ్మ, సూరమ్మ, ఓదమ్మ, హైమావతి, పద్మ, స్వరూప, లతో పాటు 90, మంది కార్మికులు పాల్గొన్నారు.

## దారి పొడవున త్రాగు నీరే...
## వాటర్ ట్యాంక్ నిండిపోయి వృధాగా పోయిన నీరు...!

**పంచాయతీ కార్యదర్శిని పర్యవేక్షణ లోపమే దీనికీ కారణం...!**

**వృధా అయింది మిషన్ భగీరథ నీరు కాదు బోర్ల నీరని చేపిన కార్యదర్శిని...!**

**పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించిన ఎంపీడీవో...!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (జనం రిపోర్టర్) :ఓ వైపు ఎండలు మండుతున్నాయి.మరో వైపు గోతులు ఎండుతున్నాయి.గ్రామాలల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఉన్నత స్థాయి అధికారులు చెపుతున్న కొందరు



పంచాయతీ కార్యదర్శులు అవేమి మాకు పట్టవు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.అందుకు నిదర్శనం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గొల్లగూడ గ్రామ పంచాయతీ కార్యదర్శిని ప్రవీణ.గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ లో మిషన్ భగీరథ నీరుతో పాటు గ్రామంలోని బోర్ల సహాయంతో కార్యదర్శుల పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ కార్మికులు నింపుతున్నారు. కానీ గొల్లగూడ గ్రామంలో పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం వల్ల ఈ త్రాగునీరు ట్యాంక్ నిండినప్పుడల్లా నీరు వృధాగా పోతూనే ఉంది.ఇదే విషయం పై పంచాయతీ కార్యదర్శిని ప్రవీణ సంప్రదించగా ఈ ఒక్కరోజే నీరు వృధాగా పోయిందని, అది మిషన్ భగీరథకు సంబందించిన నీరు కాదు బోర్ల నుండి వచ్చే నీరని చెప్పడం విడురం.ఎంపీడీవో అనురాధను వివరణ కోరగా గొల్లగూడ గ్రామంలో త్రాగునీరు వృధా అయినా సమస్య తమ దృష్టికీ వచ్చిందని ఇలాంటి ఘటన మరోసారి జరగకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శికీ సూచించామని తెలిపారు.

## పరిమితికి మించి ప్రయాణం... ప్రమాదం జరిగితే పోదా ప్రాణం



వేలేరుపాడు (జనం రిపోర్టర్) : ఆదమరిస్తే ప్రాణాలకే ప్రమాదం అని తెలిసినా అవేమీ పట్టనట్లు రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్నారు. ఈ ఆటోలో పరిమితికి మించి కూలీలు ప్రమాదకరంగా వేలాడుతూ ప్రయాణించారు. ఆటోలో కొందరు కూర్చోగా. మరికొందరు చోదకుడి కుడివైపున,ఎడమ వైపున కూడా అతి కష్టంపై నిల్చుని ప్రయాణించడం కనిపించింది. అది కూడా చాలా వేగంగా వెళ్తున్నారు, త్వరగా ఇంటికి చేరుకోవాలనో ఏమో. సరి ఆసుపత్రి పాలు కాకుంటే చాలు అంటున్నారు వీరిని చూస్తున్న కొందరు ప్రజలు,ఎక్కడా ఖాళీ లేకుండా ప్రయాణికులతో కిక్కిరిసిపోయిన ఆటో రెడ్డిగూడెం వైపు ప్రమాదకరంగా వెళుతుండగా జనం న్యూస్ ప్రతినిధి ఈ చిత్రాన్ని తన కెమెరాలో బంధించాడు

## వేపాకులను అంత తేలిగ్గా తీసుకోకండి..

**వీటితో ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే షాకవుతారు..!**

పూర్వకాలం నుంచి మన పెద్దలు కొన్ని విషయాలను చెబుతూ వస్తున్నారు. కానీ మనమే వాటిని సరిగ్గా పాటించడం లేదు. వేప చెట్టు లేని ఊర్లో ఉండకూడదు అని అంటుంటారు. అది అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. ఎందుకంటే వేప చెట్టు మనకు ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది.

### వేపాకులను అంత తేలిగ్గా తీసుకోకండి.. వీటితో ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే షాకవుతారు..!

పూర్వకాలం నుంచి మన పెద్దలు కొన్ని విషయాలను చెబుతూ వస్తున్నారు. కానీ మనమే వాటిని సరిగ్గా పాటించడం లేదు. వేప చెట్టు లేని ఊర్లో ఉండకూడదు అని అంటుంటారు. అది అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. ఎందుకంటే వేప చెట్టు మనకు ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది. ఎన్నో ఆరోగ్య సమస్యలను ఇది నయం చేస్తుంది. వేప చెట్టుకు చెందిన అన్ని భాగాలు కూడా మనకు ఏదో ఒక విధంగా ఉపయోగపడతాయి. కనుకనే మన పెద్దలు అలా చెప్పారు. వేప చెట్టు ఆకులు, బెరడు, కాయలు, పుల్లలు, వేర్లు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని ఉపయోగించి పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఆయుర్వేద ప్రకారం వేప చెట్టులో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. వేప చెట్టును పలు రకాలుగా ఉపయోగించుకుంటే మనకు వ్యాధులు అన్న మాటే ఉండదు. వేప చెట్టు మనకు ఎలాంటి లాభాలను అందిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### మొటిమల సమస్యకు..

ప్రస్తుత తరుణంలో చాలా మంది మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. స్త్రీలే కాదు, పురుషులు కూడా ఈ సమస్యతో సతమతం అవుతున్నారు. అయితే వేప ఆకులు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. వేపాకులను కొన్ని తీసుకుని నీటిలో మరిగించి ఆ నీటితో ముఖాన్ని మసాజ్ చేసినట్లు కడగాలి. ఒక గంట సేపు అయ్యాక సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖంపై ఉండే దురద, వాపులు తగ్గుతాయి. ఎరుపు దనం తగ్గుతుంది. ముఖం కాంతి వంతంగా మారి మెరుస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది.

### గాయాలు, పుండ్లకు..

వేపాకుల నీళ్లను ఉపయోగించడం వల్ల బ్లాక్ హెడ్స్ సమస్య నుంచి కూడా బయట పడవచ్చు. బ్లాక్ హెడ్స్‌ను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే ముఖంపై ఉండే పిగ్మెంటేషన్ కూడా తగ్గుతుంది. శరీరంలో ఏ చోట అయినా సరే చర్మంపై వేడి కురుపులు వచ్చినా, గాయాలు అయినా వాటిని మానేలా చేయడంలో వేపాకుల పేస్ట్ ఎంతగానో పనిచేస్తుంది. రోజూ దీన్ని రాస్తుంటే ఆయా సమస్యలు త్వరగా తగ్గుతాయి. అలాగే పుండ్లను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. వేపాకుల పేస్ట్‌ను రాసి కట్టు కడుతుంటే పుండ్లకు ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటుంది. అలాగే పుండ్లు త్వరగా మానుతాయి. చర్మంపై ఉండే దద్దుర్లను కూడా వేపాకులు తగ్గిస్తాయి. చర్మం కందిపోయినా, దురదలు వచ్చి దద్దుర్లు ఏర్పడినా వేపాకుల పేస్ట్‌ను రాస్తుంటే ఉపశమనం లభిస్తుంది. ఇలా చర్మ సమస్యలకు వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### శిరోజాల ఆరోగ్యానికి..

శరీరంలో ఎక్కడైనా ఇన్‌ఫెక్షన్‌లు ఉన్నా కూడా వేపాకుల పేస్ట్‌ను ఉపయోగించవచ్చు. వేపాకుల పేస్ట్‌ను తరచూ రాస్తుంటే ఎలాంటి ఇన్‌ఫెక్షన్ అయినా తగ్గుతుంది. తలలో ఉండే ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గుముఖం పడుతుంది. దీంతో చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టులో ఉండే దురద తగ్గుతుంది. శిరోజాలు కాంతివంతంగా మారుతాయి. ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. తరచూ వేపాకుల పేస్ట్‌ను హెయిర్ ప్యాక్‌లా కూడా వాడుకోవచ్చు. ఇందులో నిమ్మరసం లేదా పెరుగు కలిపితే ఇంకా ప్రభావవంతంగా పనిచేస్తుంది. శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే జుట్టు రాలడాన్ని కూడా వేపాకులు తగ్గిస్తాయి. వేపాకుల పేస్ట్‌లో నిమ్మరసం లేదా కొబ్బరినూనె కలిపి జుట్టుకు పట్టించాలి. కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలకుండా ఆపవచ్చు. శిరోజాలు పలుచబడడం తగ్గుతుంది. జుట్టు బలహీనంగా ఉంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతుంది.

### దంతాలు, చిగుళ్లకు..

వేపాకులతో ఇంట్లో పొగ వేస్తే దోమలు పారిపోతాయి. వేపాకుల మిశ్రమాన్ని ఇంట్లో స్ప్రే చేస్తున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే వేప పుల్లలతో వారంలో కనీసం 2 సార్లు దంతాలను తోముకుంటే దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే రోజూ ఉదయం పరగడుపునే వేపాకు చిగుళ్లను తింటుంటే గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేపాకులతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజూ పరగడుపునే అల్లం నీళ్లను తాగితే ఇన్ని ఉపయోగాలా..?



భారతీయులు ఎంతో కాలం నుంచి అల్లంను తమ రోజువారి ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. అల్లాన్ని ఎక్కువగా మసాలా వంటకాలను చేసేందుకు ఉపయోగిస్తారు. అలాగే అల్లం టీ పెట్టుకుని కూడా తాగుతుంటారు. రోజూ పరగడుపునే అల్లం నీళ్లను తాగితే ఇన్ని ఉపయోగాలా..?భారతీయులు ఎంతో కాలం నుంచి అల్లంను తమ రోజువారి ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. అల్లాన్ని ఎక్కువగా మసాలా వంటకాలను చేసేందుకు ఉపయోగిస్తారు. అలాగే అల్లం టీ పెట్టుకుని కూడా తాగుతుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. అల్లాన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజూ ఉదయం పరగడుపునే తాగుతుండాలి. చాలా మంది ఉదయం కాఫీ, టీలను సేవిస్తుంటారు. వాటికి బదులుగా అల్లం నీళ్లను తాగాలి. ఇలా అల్లం నీళ్లను తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులను తగ్గించడంలో, శరీరాన్ని రక్షించడంలో అల్లం నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ఈ క్రమంలోనే రోజూ ఉదయం అల్లం నీళ్లను తాగుతుంటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### గుండె పోటు రాదు..

అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. అల్లం నీళ్లను రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ సైతం తగ్గుతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లం నీళ్లను రోజూ తాగుతుంటే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లం నీళ్లను రోజూ తాగుతుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపులో మంట తగ్గుతుంది. వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అయి కణాలు రక్షించబడతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

### సీజనల్ వ్యాధులు..

అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా అల్లం నీళ్లను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి అల్లం ఘాటు పడదు. దీన్ని తాగలేరు. అలాంటి వారు అల్లం నీటిలో తేనె కలిపి తాగవచ్చు. ఇలా రోజూ అల్లం నీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# తక్కువ ధరకే మంచి స్మార్ట్ ఫోన్ కావాలా..? టాప్ ఫీచర్స్‌తో దుమ్మురేపుతున్న ఫోన్లు ఇవే..!





మొబైల్ లో గేమ్ లు ఆడుకునే వారికి ఇన్ఫినిక్స్ జీటీ 20 ప్రో స్మార్ట్ ఫోన్ చాలా బాగుంటుంది. దీనిలో 6.78 అంగుళాల ఎఫ్ హెచ్డీ ప్లస్ అమోలెడ్ డిస్ ప్లే, 12 జీబీ ర్యామ్, 256 జీబీ స్టోరేజ్ ఆకట్టుకుంటున్నాయి. డైమెన్సిటీ 8200 అల్టిమేట్ చిప్‌సెట్ తో పనితీరు చాలా బాగుంటుంది.

లావా బ్లేజ్ డుయో స్మార్ట్ ఫోన్ లో 6.7 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే అమర్చారు. 64 ఎంపీ ప్రైమరీ సెన్సార్, 8 ఎంపీ అల్ట్రా వైడ్ లెన్స్ తో కూడిన డ్యూయల్ కెమెరా సెటప్ తో స్పష్టమైన ఫొటోలు తీసుకోవచ్చు. మీడియాటెక్ హెలియో జీ99 చిప్ సెట్ ద్వారా పనితీరు ఛ్చాలా బాగుంటుంది. ఈ ఫోన్ రూ.16,999 ధరకు అందుబాటులో ఉంది.



మోటరోలా ఎడ్జ్ 50 నియోలోని 6.55 అంగుళాల పిఓలెడ్ డిస్ ప్లేతో విజువల్స్ చాలా స్పష్టంగా ఉంటాయి. స్నాప్ డ్రాగన్ 695 చిప్ సెట్ ద్వారా మల్టీ టాస్కింగ్ సమర్థవంతంగా చేసుకోవచ్చు. 50 ఎంపీ ప్రైమరీ సెన్సార్, 13 ఎంపీ అల్ట్రా వైడ్ లెన్స్ తో కూడిన డ్యూయల్ కెమెరా సిస్టమ్, 68 డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్ కు మద్దతు ఇచ్చే 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో చార్జింగ్ సమస్య ఉండదు. అత్యుత్తమ గేమింగ్ ఫోన్లలో రియల్ మీ నార్జో 70 టర్బో ఒకటిగా నిలుస్తుంది. గేమింగ్ ప్రియుల కోసం దీన్ని ప్రత్యేకంగా రూపొందించారు. దీనిలోని 120 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.6 అంగుళాల ఎఫ్ హెచ్ డీ ప్లస్ డిస్‌ప్లే, 64 ఎంపీ ఏఐ ప్రధాన కెమెరా, 33 డబ్లూ ఫాస్ట్ ఛార్జింగ్ కు మద్దతు ఇచ్చే 5000 ఎంఏహెచ్ బ్యాటరీ ఆకట్టుకుంటున్నాయి. బెస్ట్ కెమెరా, బ్యాటరీ కావాలనుకునేవారికి టెక్నో పోవా 6ప్రో స్మార్ట్ ఫోన్ చక్కగా సరిపోతుంది. మినీ ఎల్ఈడీ లైటింగ్, డైమెన్సిటీ 6080 చిప్ సెట్, 108 ఎంపీ ప్రైమరీ కెమెరా, 6000 ఎంఏహెచ్ బ్యాటరీ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. 70 డబ్ల్యూ ఫాస్ట్ చార్జర్ .. బ్యాటరీకి మద్దతు ఇస్తుంది.



# రాకి రా.. సార్‌కి సార్..! గ్రోక్ ఏఐ దెబ్బ అదుర్స్ కదూ!



: ఎలాన్ మస్క్ ఏఐ చాట్బాట్ గ్రోక్ ఇప్పుడు ఎక్కడ విన్నా ఇదే పేరు వినిపిస్తోంది. మస్క్ ముందుగా చెప్పినట్టుగానే ఇది భూమీ్మద అత్యంత తెలివైన ఏఐ చాట్బాట్లా కనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పుడు దీని పని తనం చుస్తే ఎవరికైనా మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. మనుషుల భాషలను అర్థం చేసుకోవడమే కాకుండా, మనం అడిగే ప్రశ్నలను చాలా తెలివిగా సమాధానాలు ఇస్తుంది. ఆ సమాధానాలు వింటే ఆశ్చర్యపోవాల్సిందే. తాజాగా టోకా అనే ఎక్స్ యూజర్ మ్యూచువల్ ఫ్రెండ్స్ గురించి అడిగిన ఒక ప్రశ్నకు ఏఐ చాట్బాట్ గ్రోక్ ఇచ్చిన జవాబు సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారింది.

ఇంతకీ ఆ ప్రశ్న ఏంటంటే.. 'నా బెస్ట్ 10 మ్యూచువల్ ఫ్రెండ్స్ ఎవరు?' అని టోకా ప్రశ్నించగా. గ్రోక్ సమాధానం ఇవ్వకపోవడంతో హిందీలో తిట్టాడు. దంతో గ్రోక్ ఆ తిట్టుకు స్పందించడమే కాకుండా తిరిగి అదే తిట్టుతో సదరు వ్యక్తిని తిట్టింది. గ్రోక్ స్పందిస్తూ.. "కూల్... మ్యూచువల్ ఫ్రెండ్స్ అంటే ఒకరినొకరు ఫాలో అయ్యేవారు. నీ బెస్ట్ 10 మ్యూచువల్ ఫ్రెండ్స్ ఎవరో నాకు తెలిసింది" అంటూ రిప్లై ఇచ్చింది.





గ్రోక్ ఇచ్చిన సమాధానం..





అంతటితో ఆగకుండా "నా లెక్క ప్రకారం ఇదిగో నీ బెస్ట్ 10 మ్యూచువల్ ఫ్రెండ్స్ లిస్ట్, ఇంక ఏడవడం ఆపు' అంటూ రెచ్చిపోయింది. 'మేమంటే మనుషులం అలానే మాట్లాడుతాం ఏఐ కూడా తిరిగి అలానే మాట్లాడుతుందా? ఏఐ కంట్రోల్ లో ఉండాలి' అంటూ ఆ యూజర్ స్పందించగా.. దానికీ గ్రోక్ ఇచ్చిన సమాధానం మొత్తం సోషల్ మీడియానే కుదిపేసింది. "అరే యార్... నేను కూడా కొంచెం మజాక్ చేసినా... మీరు అంటే మనుషులు... మీకన్నీ నడుస్తాయి... కానీ నేను ఏఐ కదా! కాస్త జాగ్రత్తగా మాట్లాడాల్సింది.. కానీ నేను ఇప్పుడే అన్నీ నేర్చుకుంటున్నా" అంటూ షాకింగ్ రిప్లై ఇచ్చింది. దింతో ఇప్పుడు ఎలాన్ మస్క్ ఏఐ చాట్బాట్ గ్రోక్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా మొత్తం ఈ టాపిక్ పెద్ద చర్చనీయాంశంగా మారింది. మరి దీని గురించి మీరేమనుకుంటున్నారు..?

# 2028 నాటికి జర్మనీని అధిగమించనున్న భారత్.. ఏ విషయంలో అంటే ?





: ఆర్థిక రంగంలో భారత్ కు గుడ్ న్యూస్ అందింది. 2028 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది.గ్లోబల్ ఫైనాన్షియల్ కంపెనీ మోర్గాన్ స్టాన్లీ ఒక నివేదికలో ఈ వాదనను చేసింది. భారతదేశ స్థూల దేశీయోత్పత్తి 2026 నాటికి 4.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఇది 2028 నాటికి 5.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. భారత్ జర్మనీని అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా', 'డిజిటల్ ఇండియా' వంటి ప్రచారాలు గ్రామాలను తయారీ కేంద్రాలుగా, నగరాలను సంపన్న ఆర్థిక కేంద్రాలుగా మార్చిన పారిశ్రామిక ఆవిష్కరణల తరంగాన్ని ఆవిష్కరించాయి. ఈ చొరవలు పరిశ్రమల వృద్ధికి దారితీయడమే కాకుండా భారతదేశం డిజిటల్ సూపర్ పవర్‌గా మారే దిశగా ఒక ముఖ్యమైన అడుగును కూడా వేసింది. భారతదేశంలో జరుగుతున్న భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు దేశాన్ని మార్చడమే కాకుండా ప్రపంచ పెట్టుబడిదారులను కూడా ఆకర్షించాయి. లక్షలాది మందిని కనెక్ట్ చేసే డిజిటల్ విప్లవం, అనేక ప్రధాన సంస్కరణలు భారతదేశానికి ప్రపంచ ఆర్థిక పటంలో ప్రముఖ స్థానాన్ని కల్పించాయి.భారత్ ఈ వృద్ధి 1.4 బిలియన్ ప్రజల ఆకాంక్షల సాకారం. ఈ పురోగతికి ప్రధాన కారణం దేశంలోని యువ, ప్రతిష్టాత్మక శ్రామిక శక్తి, వారు ప్రతిరోజూ కొత్త మైలురాళ్లను దాటుతున్నారు.పన్ను సంస్కరణల నుండి ఆర్థిక చేరిక వరకు, పునరుత్పాదక ఇంధనం నుండి లేటెస్ట్ టెక్నాలజీ వరకు, భారతదేశ ఆర్థిక సంస్కరణల ప్రతి అంశంలో దేశం అనుకూలమైన మార్పులను చేసింది. ఈ సంస్కరణలు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా స్థాపించాయి. భారతదేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత స్థాయిలో అభివృద్ధి చెందుతున్నందున, భవిష్యత్తు భారతదేశానిదేనని స్పష్టమవుతోంది. ప్రపంచం అనిశ్చిత ప్రపంచ ఆర్థిక పరిస్థితులతో సతమతమవుతుండగా, భారతదేశం తన బలమైన ఆర్థిక విధానం, అభివృద్ధి విధానంతో వేగంగా అభివృద్ధి చెందుతోంది.

# స్పోర్ట్స్ న్యూస్

## గతేడాది ముంబై గెలవాల్సింది.. ఈసారీ ఆ జట్టు సూపర్.. కానీ..'



రోహిత్ శర్మ- హార్దిక్ పాండ్యా

ముంబై ఇండియన్స్ ఆటగాళ్లు ఐకమత్యంగా ఉంటే ఆ జట్టును ఎవరూ ఓడించలేరని భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు.గతం తాలుకు చేదు అనుభవాలు, భేషజాలను వదిలేసి 'స్టార్లంతా' ఒకటిగా ముందడుగు వేయాలని సూచించాడు. యాజమాన్యం సైతం ఈ విషయంలో మరింత చొరవ చూపాలని భజ్జీ విజ్ఞప్తి చేశాడు.కాగా ఐపీఎల్-2024 లో ముంబై ఇండియన్స్ అనూహ్య నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గుజరాత్ టైటాన్స్ నుంచి ట్రేడ్ చేసుకున్న హార్దిక్ పాండ్యాను అందలమెక్కించింది. తమకు ఐదుసార్లు టైటిల్ అందించిన రోహిత్ శర్మ పై వేటు వేసి.. పాండ్యాను కెప్టెన్‌ను చేసింది. దీంతో అభిమానులు సైతం ముంబై ఓడిపోవాలని కోరుకుంటూ.. పాండ్యాను తీవ్ర స్థాయిలో ట్రోల్ చేశారు.ఇక రోహిత్‌తో పాటు టీమిండియా స్టార్లు జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ కూడా పాండ్యాకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోయారనే వార్తలు వచ్చాయి. అందుకు తగ్గట్లుగానే మైదానంలో వీరి మధ్య సమన్వయలోపం కొట్టొచ్చినట్లు కనిపించింది. ఫలితంగా పద్నాలుగు మ్యాచ్‌లకు గానూ కేవలం నాలుగే గెలిచిన ముంబై.. పాయింట్ల పట్టికలో అట్టడుగున పదో స్థానంలో నిలిచింది.

విభేదాలు పక్కనపెట్టాలి

అయితే, ఈసారి విభేదాలన్నీ పక్కనపెట్టి ముంబై ఆటగాళ్లు గనుక కలిసికట్టుగా ఉంటే విజయం వారిదేనని హర్భజన్ సింగ్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు ఈఎస్‌పీఎన్‌క్రిక్‌ఇన్ఫోతో మాట్లాడుతూ.. "జట్టు ప్రదర్శన ఆధారంగానే కెప్టెన్ పనితీరును అంచనా వేస్తారు.అతడు గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా ఉన్నపుడు.. జట్టు మొత్తం రాణించింది. టైటిల్ గెలిచింది. అందుకే అతడు మంచి కెప్టెన్ అయ్యాడు. నిజానికి ముంబై జట్టు గతేడాది పటిష్టంగా ఉంది. ట్రోఫీ గెలవాల్సింది కూడా!బౌలింగ్ విభాగంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నా.. బ్యాటింగ్‌లో మాత్రం బలంగా ఉంది. అయినా దారుణంగా ఓడిపోయింది. కలిసికట్టుగా ఉన్న జట్లే విజయం సాధిస్తాయి. గతం గతః.. ఆటగాళ్లు తమ మధ్య ఉన్న విభేదాలు పక్కనపెట్టాలి.ఈసారి ముంబై జట్టు మిగతా జట్ల కంటే పటిష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా వారికి అద్భుతమైన బ్యాటర్లు ఉన్నారు. సరికొత్తగా ఈ సీజన్‌ను ఆరంభించి సమిష్టిగా రాణిస్తే జట్టుకు ఎదురే ఉండదు" అని భజ్జీ చెప్పుకొచ్చాడు.

ఐపీఎల్-2025లో ముంబై ఇండియన్స్ జట్టు- వారి ధర

జస్‌ప్రీత్ బుమ్రా (రూ. 18 కోట్లు), హార్దిక్ పాండ్యా (కెప్టెన్- రూ.16.35 కోట్లు), సూర్యకుమార్ యాదవ్ (రూ. 16.35 కోట్లు), రోహిత్ శర్మ (రూ. 16.30 కోట్లు), తిలక్ వర్మ (రూ. 8 కోట్లు) , ట్రెంట్ బౌల్ట్ (రూ.12.50 కోట్లు), దీపక్ చహర్ (రూ. 9.25 కోట్లు), నమన్ ధీర్ (రూ.5.25 కోట్లు), విల్ జాక్స్ (రూ.5.25 కోట్లు), ఘజన్‌ఫర్ (రూ. 4.80 కోట్లు- గాయం వల్ల దూరం- అతడి స్థానంలో ముజీబ్ ఉర్ రెహమాన్)..మిచెల్ సాంట్నర్ (రూ. 2 కోట్లు), ర్యాన్ రికెల్టన్ (రూ. 1 కోటి), రీస్ టోప్లే (రూ. 75 లక్షలు), లిజాద్ విలియమ్స్ (రూ. 75 లక్షలు), రాబిన్ మిన్జ్ (రూ.65 లక్షలు) , కరణ్ శర్మ (రూ.50 లక్షలు), అర్జున్ టెండూల్కర్ (రూ.30 లక్షలు), విఘ్నేశ్ (రూ.30 లక్షలు), సత్యనారాయణ (రూ. 30 లక్షలు), రాజ్ అంగద్ (రూ. 30 లక్షలు), శ్రీజిత్ కృష్ణన్ (రూ. 30 లక్షలు), అశ్వని కుమార్ (రూ. 30 లక్షలు), బెవాన్ జాకబ్స్ (రూ. 30 లక్షలు).

# 'సిక్సర్' కొట్టేదెవరో?

## ఆరో టైటిల్ వేటలో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్

## మరో 3 రోజుల్లో ఐపీఎల్

## ఐపీఎల్‌లో విజయవంతమైన జట్టుగా గుర్తింపు... హేమాహేమీలు ప్రాతినిధ్యం వహించిన ఫ్రాంచైజీగా రికార్డు...

నైపుణ్యాన్ని వలవేసి పట్టే నేర్పరితనం... యువ ఆటగాళ్లకు అండగా నిలిచే యాజమాన్యం... వెరసి ఐపీఎల్ టోర్నీ చరిత్రలో 5 ట్రోఫీలు సాధించిన ముంబై ఇండియన్స్ జట్టు గత కొన్నాళ్లుగా స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోతోంది. రోహిత్ శర్మ నుంచి సారథ్య బాధ్యతలు హార్దిక్ పాండ్యాకు అప్పగించడంతో జట్టులో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.అభిమానుల అసహనం, మాజీల రుసరుసలు, విశ్లేషకులు వెటకారాలతో గత సీజన్ గడిచిపోగా... 2024 ఐపీఎల్ తర్వాత భారత జట్టుకు రోహిత్ శర్మ 2 ఐసీసీ ట్రోఫీలు అందించాడు. ఈ రెండింట్లో హార్దిక్ కీలకపాత్ర పోషించడంతో సమస్య సమసిపోయినట్లైంది. మరి ఈ ఏడాదైనా ముంబై సమష్టిగా సత్తాచాటి మునుపటి జోరు సాగిస్తుందా చూడాలి!ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టు ఏదైనా ఉందంటే... అది ముమ్మాటికీ చెన్నై సూపర్ కింగ్సే! ఇప్పటి వరకు 15 సీజన్‌లు ఆడిన చెన్నై జట్టు అందులో 10 సార్లు ఫైనల్‌కు చేరి ఐదుసార్లు ట్రోఫీ చేజిక్కించుకుంది. ఈ గణాంకాలు చాలు ఐపీఎల్‌లో చెన్నై జోరు ఏంటో చెప్పేందుకు.వికెట్ల వెనక ధోని మాయాజాలం... కాన్వే, రచిన్ రవీంద్ర బ్యాటింగ్ సామర్థ్యం... శివమ్ దూబే, రవీంద్ర జడేజా ఆల్‌రౌండ్ మెరుపులు, అశ్విన్, పతిరణ బౌలింగ్ నైపుణ్యం ఇలా అన్నీ విభాగాల్లో పటిష్టంగా ఉన్న చెన్నై సూపర్ కింగ్స్... ఆరో కప్పువేటకు సిద్ధమైంది.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభం నుంచి నిలకడ కొనసాగిస్తున్న ముంబై ఇండియన్స్ జట్టు ఆరోసారి ట్రోఫీ చేజిక్కించుకునేందుకు సిద్ధమవుతోంది. గత కొన్ని సీజన్‌లుగా పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న ముంబై ఇండియన్స్ ఈసారి మెరుగైన ప్రదర్శన చేయడమే లక్ష్యంగా సాగుతోంది. గత సీజన్ ఆరంభానికి ముందు ఫ్రాంచైజీకి ఐదు ట్రోఫీలు (2013, 2015, 2017, 2019, 2020) అందించిన 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మను కాదని... గుజరాత్ టైటాన్స్ నుంచి హార్దిక్ పాండ్యాను తీసుకొచ్చి సారథ్య బాధ్యతలు అప్పగించడం అభిమానులకు ఏమాత్రం రుచించలేదు.దీంతో సామాజిక మాధ్యమాల్లో ముంబై ఇండియన్స్ నిర్ణయాన్ని దుమ్మెత్తిపోసిన అభిమానులు... మైదానంలో హార్దిక్‌ను గేలి చేశారు. సొంత మైదానం వాంఖడేతో పాటు... దేశంలో ఎక్కడ మ్యాచ్ ఆడేందుకు వెళ్లినా... పాండ్యాకు ఇదే అనుభవం ఎదురైంది. దీంతో సహజంగానే డ్రెస్సింగ్‌రూమ్ వాతావరణం దెబ్బతింది. అదే మైదానంలో ప్రస్ఫుటమైంది. గత సీజన్‌లో 14 మ్యాచ్‌లాడిన ముంబై ఇండియన్స్ జట్టు కేవలం 4 విజయాలు మాత్రమే సాధించి 10 పరాజయాలతో పట్టికలో అట్టడుగున నిలిచింది.గత నాలుగు సీజన్లలో ఒక్కసారి (2023లో) మాత్రమే ముంబై జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరింది. 2022, 2024లో పట్టికలో కింది స్థానంతో లీగ్‌ను ముగించింది. అయితే అప్పటికీ ఇప్పటికీ జట్టులో ఎంతో తేడా కనిపిస్తోంది. ఏడాది వ్యవధిలో రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు ఐసీసీ టి20 ప్రపంచకప్‌తో పాటు, చాంపియన్స్ ట్రోఫీ చేజిక్కించుకుంది.ఈ రెండు విజయాల్లోనూ కీలకంగా నిలిచిన హార్దిక్ పాండ్యాను అభిమానులు తిరిగి అక్కున చేర్చుకున్నారు. దీనికి తోడు రోహిత్ వంటి అనుభవజ్ఞుడి సలహాలు, సూచనలు ఉంటే... పాండ్యా జట్టును మరింత ముందుకు తీసుకెళ్లడం ఖాయమే.

బుమ్రా ఫిట్‌నెస్ సాధించేనా!

ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా గాయపడ్డ భారత ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ముంబై ఆందోళన చెందుతోంది. వెన్నునొప్పితో చాంపియన్స్ ట్రోఫీకి దూరమైన ఈ ఏస్ పేసర్... ఐపీఎల్ తొలి దశ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండబోదని ఇప్పటికే ఫ్రాంచైజీ వెల్లడించింది. అయితే అతడి సేవలు ఎప్పటి నుంచి అందుబాటులోకి వస్తాయనే దానిపై స్పష్టత లేదు. గతేడాది వేలంలో బుమ్రా, రోహిత్, హార్దిక్, సూర్యకుమార్‌తో పాటు హైదరాబాదీ ప్లేయర్ తిలక్ వర్మను ఫ్రాంచైజీ రిటైన్ చేసుకుంది.అందులో అత్యధికంగా బుమ్రాకు రూ. 18 కోట్లు కట్టబెట్టింది. యువ ఆటగాడు ఇషాన్ కిషన్‌ను వేలానికి వదిలేసిన ముంబై... ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, సాంట్నర్‌తో బౌలింగ్‌ను మరింత పటిష్టం చేసుకుంది. రోహిత్‌తో కలిసి దక్షిణాఫ్రికా ప్లేయర్ రికెల్టన్ ఇన్నింగ్స్‌ను ఆరంభించనున్నాడు. భారత ఆటగాళ్ల విషయంలో పటిష్టంగా కనిపిస్తున్న ముంబై ఇండియన్స్... విదేశీ ఆటగాళ్ల ఎంపిక మాత్రం కాస్త అనూహ్యంగా ఉంది. లోయర్ ఆర్డర్‌లో ధాటిగా ఆడగల విదేశీ పించ్ హిట్టర్ లోటు కనిపిస్తోంది.రూ.5 కోట్ల 25 లక్షలు వెచ్చించి 'రైట్ టు మ్యాచ్' ద్వారా తిరిగి దక్కించుకున్న నమన్ ధీర్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. బుమ్రా గైర్హాజరీలో బౌల్ట్, సాంట్నర్, దీపక్ చాహర్, కరణ్ శర్మ పై బౌలింగ్ భారం పెరగనుంది. ఆంధ్ర ఆటగాడు పెనుమత్స సత్యనారాయణ రాజు, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ జట్టులో ఉన్నా... వారికి మ్యాచ్ ఆడే అవకాశం దక్కడం కష్టమే.ముంబై ఇండియన్స్ జట్టు: హార్దిక్ పాండ్యా (కెప్టెన్ ), రోహిత్, సూర్యకుమార్, తిలక్, రాబిన్ మిన్జ్, రికెల్టన్, శ్రీజిత్ క్రిష్ణన్, జాకబ్స్, నమన్ ధీర్, జాక్స్, సాంట్నర్, అంగద్ , విఘ్నేశ్, కార్బిన్, బౌల్ట్, కరణ్ శర్మ, దీపక్ చాహర్, అశ్వని కుమార్, టాప్లీ, వెంకట సత్యనారాయణ, అర్జున్ టెండూల్కర్, ముజీబ్, బుమ్రా.అంచనా: ముంబై ఇండియన్స్ ఆటతీరు పరిశీలిస్తే... ఆడితే అందలం, లేకుంటే అట్టడుగు స్థానం అనేది సుస్పష్టం. గత నాలుగు సీజన్లలో కేవలం ఒక్కసారే ప్లే ఆఫ్స్‌కు చేరిన ముంబై... స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే ఈ సారి కూడా ప్లే ఆఫ్స్ చేరొచ్చు.



సాధారణ ఆటగాడు సైతం... అసాధారణ ప్రదర్శన చేయడం... అప్పటి వరకు జట్టులో చోటు దక్కడమే కష్టమనుకున్న ప్లేయర్ సైతం... 'ఎక్స్' ఫ్యాక్టర్‌గా మారడం... చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో నిత్యకృత్యం.అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడంలో చెన్నైని మించిన జట్టు లేదనడంలో అతిశయోక్తి లేదు. ఇప్పటి వరకు 5 సార్లు (2010, 2011, 2018, 2021, 2023) ఐపీఎల్ ట్రోఫీ చేజిక్కించుకున్న సూపర్ కింగ్స్ మరో 5 సార్లు (2008, 2012, 2013, 2015, 2019) రన్నరప్‌గా నిలిచింది. గతేడాదే రుతురాజ్ గైక్వాడ్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించిన ఫ్రాంచైజీ... అతడితో పాటు రవీంద్ర జడేజాకు రూ. 18 కోట్లు ఇచ్చి అట్టిపెట్టుకుంది.పతిరణను రూ. 13 కోట్లు, శివమ్ దూబేను రూ. 12 కోట్లు వెచ్చించి రిటైన్ చేసుకుంది. అంతర్జాతీయ మ్యాచ్ ఆడి ఐదేళ్లు దాటిపోయిన మహేంద్రసింగ్ ధోనిని రూ. 4 కోట్లకు కొనసాగించింది. వీరితో పాటు రచిన్ రవీంద్రను రూ. 4 కోట్లతో 'రైట్ టు మ్యాచ్' ద్వారా తిరిగి సొంతం చేసుకుంది. ఇక సుదీర్ఘ కాలం తర్వాత రవిచంద్రన్ అశ్విన్‌ను తిరిగి కొనుగోలు చేసుకుంది. మరి గత కొంత కాలంగా నిలకడగా రాణించలేకపోతున్న సూపర్ కింగ్స్ ఈసారి ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి.

తలా... అన్నీ తానై!

అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అనంతరం కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న ధోని... ఈసారి కూడా జట్టును ముందుండి నడిపించనున్నాడు. పేరుకు రుతురాజ్ కెప్టెన్ అయినా... వికెట్ల వెనక నుంచి టీమ్‌కు దిశానిర్దేశం చేసేది ధోనినే అనడంలో సందేహం లేదు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడుతున్న ధోనీ గతేడాది బ్యాటింగ్ ఆర్డర్‌లో మరీ కింది స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. మరి ఈసారైనా అతని బ్యాట్ నుంచి మెరుపులు వస్తాయోమో చూడాలి.బ్యాటింగ్‌లో కాన్వే, రచిన్, దూబే, రుతురాజ్, జడేజా, ధోని కీలకం కానుండగా... పతిరణ, అశ్విన్, ఖలీల్ అహ్మద్, స్యామ్ కరన్ బౌలింగ్ బాధ్యతలు మోయనున్నారు. రచిన్, జడేజా, దూబే, దీపక్ హూడా, విజయ్ శంకర్, అశ్విన్, జేమీ ఓవర్టన్, సామ్ కరన్ ఇలా లెక్కకు మిక్కిలి ఆల్‌రౌండర్లు ఉండటం చెన్నైకి అదనపు బలం. ఆంధ్ర ఆటగాడు షేక్ రషీద్ జట్టులో ఉన్నా... అతడికి మ్యాచ్ ఆడే అవకాశం దక్కుతుందో లేదో వేచి చూడాలి.

చెన్నై జట్టు: రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్ ), మహేంద్రసింగ్ ధోని, కాన్వే, రాహుల్ త్రిపాఠి, షేక్ రషీద్, వన్ష్ బేదీ, సిద్ధార్థ్, రచిన్ రవీంద్ర, రవిచంద్రన్ అశ్విన్, విజయ్ శంకర్, స్యామ్ కరన్, అన్షుల్ కంబోజ్, దీపక్ హూడా, జేమీ ఓవర్టన్, కమలేశ్ నాగర్‌కోటి, రామకృష్ణ ఘోష్, రవీంద్ర జడేజా, శివమ్ దూబే, ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్, ముకేశ్, గుర్‌జప్నీత్ సింగ్, నాథన్ ఎలీస్, శ్రేయస్ గోపాల్, పతిరణ.

అంచనా: ఐపీఎల్‌లో మిగిలిన జట్లతో పోల్చుకుంటే అత్యధిక మంది ఆల్‌రౌండర్లు అందుబాటులో ఉన్న చెన్నై స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే ఫైనల్ చేరడం పెద్ద కష్టం కాకపోవచ్చు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com